

రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న నేషనల్ డిఫెన్స్ కాలేజ్ అధికారులు 2లో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 20, మార్చి 2026 16 పేజీలు


# గ్యాస్.. గోస!



2లో

ఈకేవైసీ ఐతేనే సిలిండర్..

- యుద్ధం తెచ్చిన గుడిబండ..
- గడువు పెంపుపై వినియోగదారుల బెంబేలు
- సవాలుగా మారిన సిలిండర్ సరఫరా
- మొరాయిస్తున్న మిస్‌కాల్ సర్వీస్
- నిబంధనల మార్పుతో మరిన్ని కష్టాలు
- రోజంతా గ్యాస్ గోదాముల వద్ద బారులు
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో గ్యాస్ సిలిండర్ సరఫరా వ్యవస్థ వినియోగదారులకు పెద్ద సవాలుగా మారుతోంది. ఇటీవల బుకింగ్ విధానంలో మార్పులు, మిస్ కాల్ సర్వీస్ పనిచేయకపోవడం, సరఫరాలో ఆలస్యం వంటి కారణాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిలిండర్ కోసం వినియోగదారులు ఉదయం నుంచే గ్యాస్ గోదాముల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.

## పారిశుద్ధ్యం పేరుతో కోట్ల రూపాయలు

# మాయం?



గోవిందరావుపేట ప్రభాతవార్త. తెలంగాణ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సొంత నియోజకవర్గంలో జిల్లా పంచాయతీ అధికారి ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం సమ్మక్క సారక్క జాతర నిర్వహణలో జిల్లా పంచాయతీ అధికారి కోట్లాది రూపాలు దండుకుంటున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. 2లో

## వార్త కథనంపై స్పందించిన బల్దియా

కాశి బుగ్గ పెద్ద మోరీలోని చెత్త తొలగింపు

బల్దియా నిర్లక్ష్యం.. నాకు జీవనాధారం కథనం పై ఫోకస్




వార్త

బల్దియా నిర్లక్ష్యం..

నాకు జీవనాధారం

వరంగల్ సిటి మార్చి19 ప్రభాతవార్త : వార్త జాతీయ దినపత్రికలో వెలువడిన శీర్షిక పై బల్దియా అధికారులు స్పందించారు. బుధవారం నాడు బల్దియా నిర్లక్ష్యం నాకు జీవనాధారం కథనం పై బల్దియా అధికారులు వెంటనే ఫోకస్ పెట్టి సమస్యను పరిష్కారించారు. ఇలాంటి సంఘటన మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం బల్దియా అధికారులు కాశి బుగ్గ లోని వివేకానంద కాలనీ వద్ద పెద్ద మోరీ లో పేరుకుపోయిన చెత్త ను సానిటరీ సిబ్బంది తొలగించారు. దానితో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. 2లో

## రుచుల పండుగ

# ఉగాది

మహబుబాబాద్ ప్రతినిధి, మహబుబాబాద్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తలంటు స్నానాలను ఆచరించి గృహాల్లో గుమ్మాలకు మామిడి ఆకులను కట్టారు. ఆలయాలలో ప్రత్యేక పూజలను చేపట్టారు. 2లో



- తెలుగుతనాన్ని అందంగా చూపే పండుగ ఉగాది
- పంచాంగ శ్రవణం నిర్వహణ
- భక్తిశ్రద్ధలతో ఉగాది పర్వదిన వేడుకలు

# గ్యాస్.. గోస!

## ఈకేవైసీ ఐతేనే సిలిండర్..
## యుద్ధం తెచ్చిన గుదిబండ..
## గడువు పెంపుపై వినియోగదారుల బెంబేలు
## సవాలుగా మారిన సిలిండర్ సరఫరా
## మొరాయిస్తున్న మిస్‌కాల్ సర్వీస్
## నిబంధనల మార్పుతో మరిన్ని కష్టాలు
## రోజంతా గ్యాస్ గోదాముల వద్ద బారులు
## అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** గ్యాస్ సిలిండర్ సరఫరా వ్యవస్థ వినియోగదారులకు పెద్ద సవాలుగా మారుతోంది. ఇటీవల బుకింగ్ విధానంలో మార్పులు, మిస్ కాల్ సర్వీస్ పనిచేయకపోవడం, సరఫరాలో ఆలస్యం వంటి కారణాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిలిండర్ కోసం వినియోగదారులు ఉదయం నుంచే గ్యాస్ గోదాముల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.

### మిస్ కాల్ సర్వీస్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు...

సాధారణంగా వినియోగదారులు మిస్ కాల్ ద్వారా సులభంగా గ్యాస్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. అయితే ఇటీవల ఈ సేవ తరచుగా పనిచేయకపోవడంతో బుకింగ్ ప్రక్రియ నిలిచిపోతున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. పలుమార్లు మిస్ కాల్ ఇచ్చినా స్పందన రాకపోవడంతో ప్రజలు నేరుగా గ్యాస్ ఏజెన్సీలను ఆశ్రయిస్తున్నారు.

### గోదాముల వద్ద భారీ క్యూలు...

మిస్ కాల్ సేవ నిలిచిపోవడంతో అనేక మంది వినియోగదారులు ప్రత్యక్షంగా గ్యాస్ గోదాములకు వెళ్లి బుకింగ్ చేసుకోవాల్సి వస్తోంది. దీంతో రోజంతా అక్కడ పెద్ద ఎత్తున క్యూలు కనిపిస్తున్నాయి. కొందరు మహిళలు, వృద్ధులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడువు నిబంధనలపై గందరగోళం కొత్త నిబంధనల ప్రకారం కొన్ని సందర్భాల్లో బుకింగ్ గడువు, డెలివరీ వ్యవస్థలో మార్పులు వచ్చినట్లు సమాచారం. దీనిపై స్పష్టత లేకపోవడంతో వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సిలిండర్ డెలివరీ ఆలస్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

### యుద్ధ ప్రభావం ఉందా?..

అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా యుద్ధ పరిస్థితుల కారణంగా గ్యాస్ సరఫరా ప్రభావితం అవుతుందనే చర్చలు వినియోగదారుల్లో జరుగుతున్నాయి. అయితే అధికారికంగా సరఫరాలో పెద్ద అంతరాయం లేదని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ డిమాండ్ ఎక్కువగా ఉండటంతో కొన్నిచోట్ల ఆలస్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది.

### అప్రమత్తమైన అధికార యంత్రాంగం

వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద సరఫరా, బుకింగ్ వ్యవస్థపై పర్యవేక్షణ పెంచినట్లు సమాచారం. వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

### జిల్లాలో భారీ సంఖ్యలో గ్యాస్ వినియోగదారులు..

ఉమ్మడి జిల్లాలో గ్యాస్ వినియోగం భారీగా ఉంది. అధికారిక గణాంకాల ప్రకారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వినియోగదారులు మొత్తం మొత్తంలో ఉండటంతో సరఫరాలో చిన్న అంతరాయం వచ్చినా ప్రభావం వెంటనే కనిపిస్తున్నట్లు తెలుస్తోంది.

### వినియోగదారుల డిమాండ్...

గ్యాస్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేయాలని, మిస్ కాల్ సర్వీస్‌ను సక్రమంగా నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు. అలాగే సిలిండర్ సరఫరాను సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# పారిశుధ్యం పేరుతో కోట్ల రూపాయలు మాయం.!?

## సీతక్క ఇలాకలో డిపిఓ అరాచకాలు.!?
## పంచాయతీ కార్యదర్శుల ట్రాన్స్ఫర్స్ లో చేతివాటం.!?

గోవిందరావుపేట ప్రభాతవార్త. తెలంగాణ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సొంత నియోజకవర్గంలో జిల్లా పంచాయతీ అధికారి ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం సమ్మక్క సారక్క జాతర నిర్వహణలో జిల్లా పంచాయతీ అధికారి కోట్లాది రూపాలు దండుకుంటున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. జాతరకు ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణ కోసం 13 కోట్లు కేటాయించింది. జాతరలో పారిశుధ్య పనులు చేపించాల్సిన డిపిఓ వెంకయ్య తూతూ మంత్రంగా పనులు చేపట్టి ప్రభుత్వాన్ని ఆబాసు పాలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. శానిటేషన్,మంచినీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈయన నిర్వాకం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కనీసం మంచినీరు కూడా అందించలేకపోయారని జాతర మొత్తం దుర్గంధంతో ప్రభుత్వం అబాసు పాలయిందని అధికార యంత్రాంగంలో చర్చనీయాంశంగా మారింది. డిపిఓ గా గత రెండు జాతరలో వెంకయ్య అవినీతికి పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వెంకయ్యను ఈ జాతరకు పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు అప్పగించడం పట్ల ఉన్న లోపాయి కారి ఒప్పందం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ జాతర సందర్భంగా నామమాత్రపు పనులు చేసిన వెంకయ్య కోట్లాది రూపాయలు దండుకొని వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. పంచాయతీ కార్యదర్శుల ట్రాన్స్ఫర్ల పేరుతో డిపిఓ చేతివాటం. .. ములుగు జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు ట్రాన్స్ఫర్ ల పేరుతో డిపిఓ వెంకయ్య పెద్ద పంచాయతీలకు ఐదు లక్షలు చిన్న పంచాయతీలకు రెండు లక్షలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నట్లు పలువురు పంచాయతీ కార్యదర్శులు చర్చించుకుంటున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న పంచాయతీ కార్యదర్శుల ట్రాన్స్ఫర్స్ కోసం పెద్ద మొత్తంలో డిమాండ్ చేస్తున్నట్టు తెలుస్తుంది.ఇసుక రీచులు ఉన్నందున. పంచాయతీలో ట్రాన్స్ఫర్ చేయించుకోవడానికి పంచాయతీ కార్యదర్శులు డిపిఓ తో బేరాసారాలాడుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని డిపిఓ చేస్తున్నా అవినీతి అక్రమాలను అరికట్టాలని ఆయనపై విచారణ జరిపించాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# రుచుల పండుగ ఉగాది

## తెలుగుతనాన్ని అందంగా చూపే పండుగ ఉగాది
## ప్రపంచానికి తొలి ఉషస్సు
## పంచాంగ శ్రవణం నిర్వహణ
## భక్తిశ్రద్ధలతో ఉగాది పర్వదిన వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి, మహబూబాబాద్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తలంటు స్నానాలను ఆచరించి గృహాల్లో గుమ్మాలకు మామిడి ఆకులను కట్టారు. ఆలయాలలో ప్రత్యేక పూజలను చేపట్టారు. నూతన తెలుగు సంవత్సరాదిలో అంతా మంచి జరగాలని చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి కావాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాదిని ఆరు రుచుల పండుగగా పేర్కొన్నారు. గృహాల్లో పులుపు, చేదు, కారం, వగరు, తీపి, ఉప్పుతో తయారుచేసిన ఉగాది పచ్చడిని సేవించారు. గృహాల్లో కుటుంబ సభ్యులంతా పచ్చడి సేవించి పచ్చడి ప్రాధాన్యతను తెలుసుకున్నారు. జీవితంలో ఎన్నో అనుభూతులు కలుగుతాయి. అందుకే ఉగాది అన్ని రుచులతో అన్ని అనుభూతులతో జరుపుకునేలా చేస్తుంది. రుచిలో సంస్కృతి, సౌందర్యం, అనుభూతి ఉంది. ప్రజలను రుచులకు ఉగాది అంకితం చేసింది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ఆలయాలలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ ఆదాయం, ఖర్చులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం వర్షాల పరిస్థితి, వ్యాపారం, పంటల దిగుబడి, విద్యారంగం పరిస్థితి తదితర అంశాలను పంచాంగ శ్రవణంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వివరించారు. శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శివాలయాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి తదితర దేవాలయాలలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. రాశి ఫలాలు, ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారస్తులంతా నూతన దస్త్రాలను ప్రారంభించారు. పలువురు నూతన వాహనాలను కొనుగోలు చేసుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొత్త ఆశలు, ఆశయాలతో శ్రీ పరాభవ నామ సంవత్సరంలోకి ప్రజలు అడుగు పెట్టారు. అన్ని శుభాలు కలగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నారు. వ్యవసాయ పరంగా పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు మంచిగా కురవాలని కోరుకున్నారు. కొత్త వస్త్రాలను ధరించారు. నూతన తెలుగు సంవత్సరంలో అన్నింటినీ సమానంగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. పలువురు సర్పంచులు, మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్స్, శాసనసభ్యులు, మంత్రులు, వార్డు సభ్యులు, నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచానికి తొలి ఉషస్సు ఉగాది అని అన్నారు. ప్రతి ఒక్కరూ గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న నేషనల్ డిఫెన్స్ కాలేజ్ అధికారులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం అయిన రామప్ప దేవాలయాన్ని గురువారం న్యూఢిల్లీ లోని నేషనల్ డిఫెన్స్ కాలేజీలో నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ పై శిక్షణ ఇచ్చే అధికారులు సచిన్ బాద్రా, తరుణ్ గుప్తా, ఇవాన్ అలెగ్జాండర్ ( Mcculloch(uk) అంజన వశిష్ట లు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ , ఉమాశంకర్ లో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో దేవాలయం ఈ వో ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సత్కరించారు. ఆలయ చరిత్ర శిల్పకళ విశిష్టతను టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. వారి వెంట తూర్పు కోఆర్డినేటర్ సందీప్, తాహసిల్దార్ గిరిబాబు, ఎస్సై చల్ల రాజు, ఏఎస్ఐ సాంబారావు, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, బద్రు, పురావస్తు, దేవాదాయ, టూరిజం, పోలీస్, రెవెన్యూశాఖల సిబ్బంది ఉన్నారు.





# వార్త కథనం పై స్పందించిన బల్దియా

## బల్దియా నిర్లక్ష్యం.. నాకు జీవనాధారం కథనం పై ఫోకస్
## కాశి బుగ్గ పెద్ద మోరీలోని చెత్త తొలగింపు

**వరంగల్ సిటీ మార్చి19 ప్రభాతవార్త :** వార్త జాతీయ దినపత్రికలో వెలువడిన శీర్షిక పై బల్దియా అధికారులు స్పందించారు. బుధవారం నాడు బల్దియా నిర్లక్ష్యం నాకు జీవనాధారం కథనం పై బల్దియా అధికారులు వెంటనే ఫోకస్ పెట్టి సమస్యను పరిష్కారించారు.ఇలాంటి సంఘటన మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం బల్దియా అధికారులు కాశి బుగ్గ లోని వివేకానంద కాలనీ వద్ద పెద్ద మోరీలో పేరుకుపోయిన చెత్త ను సానిటరీ సిబ్బంది తొలగించారు. దానితో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. దోమల నుండి విముక్తి కల్గించారని అన్నారు.నగర ప్రజలు అంటు వ్యాధులు బారిన పడకుండా బల్దియా అధికారులు మోరీ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అలాగే నగరంలో పేదలు రోజువారీ జీవన మనుగడ కు మోరీ లు ప్రమాద ఘంటికలు కాకుడదని సూచించారు.బల్దియా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలు కోరారు.



# డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా కొట్టిన ఫ్లై యాష్ లారీ



హుజూర్ నగర్ క్రైమ్, మార్చి19, (ప్రభాతవార్త):
ఫ్లై యాష్ లోడు తో వెలుతున్న లారీ ట్యాంకర్ జడ్చర్ల కోదాడ నేషనల్ హైవే 167 రోడ్ లో హుజూర్ నగర్ శివారులో డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా కొట్టిన ఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు లారీ డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం ఏపి లోని ఇబ్రహీంపట్నం విటిపిఎస్ నుంచి ఫ్లై యాష్ లోడ్ తో నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం



విష్ణుపురం రాశి సిమెంట్స్ కి వెళుతుంది.ఈ క్రమంలో హుజూర్ నగర్ శివారులోని రిలయన్స్ బంక్ సమీపంలో రోడ్డు మధ్య లో ఉన్న డివైడర్ ను ఢీకొట్టి రోడ్డు కు అడ్డంగా లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన డ్రైవర్ రవి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అర్ధరాత్రి కావడంతో ట్రాఫిక్ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ అతివేగం నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. ప్రమాద సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా స్టాపర్లు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు.

# ఘనంగా ఉగాది వేడుకలు



శాయంపేట, మార్చి 19,(ప్రభాతవార్త):
శాయంపేట మండలంలో ఉగాది పండుగను ప్రజలు గ్రామ గ్రామాన ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం తెలుగువారి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతి ఇంట మామిడి తోరణాలు కట్టి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఉదయం నుంచే ప్రజలు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి సమీప దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లలో ఉగాది పచ్చడి తయారు చేసి కుటుంబ సభ్యులతో కలిసి స్వీకరించారు. జీవనంలోని ఆరు రుచులను సూచించే ఈ పచ్చడిని తీసుకుంటూ కొత్త సంవత్సరాన్ని ఆశాజనకంగా ఆహ్వానించారు. మండలంలోని ఆలయాల్లో భక్తులు భారీగా తరలివచ్చి దర్శనాలు చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొన్ని గ్రామాల్లో పంచాంగ శ్రవణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు నూతన సంవత్సర ఫలితాలను వివరించారు. ప్రజలు పరస్పరం ఉగాది శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. మొత్తం మీద శాయంపేట మండలంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.




# ఘనంగా జడకొప్పుల ఆట



నర్మెట, మార్చి 19 ప్రభాతవార్త :
నర్మెట మండలకేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తున్న జడ కొప్పుల ఆటను ఉగాది పండుగను పురస్కరించుకొని గురువారం గోల్కొండ చంద్రయ్య ఆధ్వర్యంలో పోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన జడ కొప్పుల చెక్కకు 24రంధ్రాలు ఏర్పాటు చేసి 24తాళ్లను వేలాడదీసి చెట్టుపై కట్టి జడ కొప్పులలాగా మారేవరకు ఆటపాటలతో ఆడుతూ తిరిగి జడ కొప్పు ఒప్పుకునే వరకు ఆడుతుంటారు. ఈ యొక్క కార్యక్రమానికి నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆటఆడే వారికి టవల్స్ అందజేసి జడ కొప్పుల ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలెపాక స్వామి, వార్డు సభ్యులు గోరంతల స్వాతి, పులి రేణుక, సిహెచ్ మైపాల్‌రెడ్డి, గుర్రాల పద్మ, మేడుదుల రత్నమాల, కూకట్ల మమత, కొలెపాక యాదగిరి, బండి నాగరాజు, జడ కొప్పులాట నిర్వాహకులు కొత్త భిక్షపతి, పులి కనకయ్య, గోల్కొండ రవి, మార పా క సుదర్శన్, గాదర సామెల్, గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికి వాటర్ క్యాన్లను పంపిణీచేసిన సర్పంచ్ విజయ



బచ్చన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త :
సొంత ఖర్చులతో పడమటికేశ్వాపూర్ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు ఇంటింటికి వాటర్ క్యాన్లు పంపిణి చేశారు. గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా ఎర్రోళ్ల విజయ సోములు సూమారు రూ.50వేల సొంత ఖర్చుతో ప్రతిఇంటికి వాటర్ క్యాన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఈమైనా భాగ్య, తరిగొప్పుల బాలమణి, యాసరేని వెంకటేష్, గిద్దల రాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు వేముల మహాదేవ్, జంగిటి ప్రభాకర్, తాడేం నర్సింలు, తరిగొప్పుల నర్సింలు, వనం బాలకిషన్ ,గడిల భాస్కర్ రెడ్డి, శేరి యాదగిరి, గంగారమైన సుధాకర్, గజ్వేల్ రమేష్, గిద్దల బాలకిషన్, గద్దరాజు రాజు, గిద్దల భాస్కర్, యూత్ అధ్యక్షులు వేముల హరికృష్ణ, ఆరేపల్లి కర్ణాకర్, పెద్దారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చలి పెడతాంది.... ఎండ కొడతాంది!.. అంతా అతలాకుతలం

( పరకాల ప్రభాతవార్త )

పగటిపూట ఎండ మాడకొడతాది. రాత్రిపూట చలి విపరీతంగా పెడుతోంది అంతా అతలాకుతలంగా మారింది. ఇది వాతావరణంలో ఏర్పడిన విచిత్ర మార్పుగా అభివర్ణిస్తున్నారు. రాత్రి వేళ 11 గంటలు చలిగాలులు వణికిస్తున్నాయి. అలాగే పగటి వేళ ఉదయం 11 గంటలకే ఎండ మాడ్చి వేస్తోంది. మధ్యాహ్నం వేళ రోడ్లు నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. జనం నిత్యావసర సరకులు ఉదయం 8 గంటల లోపే తీసుకుపోతున్నారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత జనసంచారం క్రమేపి ప్రారంభమవుతోంది. ఇప్పటి వరకు ప్రారంభ దశలోనే 40 డిగ్రీలకు ఎండ మాడగొడుతోంది. వివిధ గ్రామాల నుంచి అవసరార్థం వచ్చిన వారు ఎండ వేడిని తట్టుకోలేక శీతల పానీయాలు సేవించి వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుతున్నారు. పుచ్చకాయలు, కీరా లాంటి వాటిని ఆశ్రయిస్తున్నారు. పండ్ల రసాలు, లస్సి, మజ్జిగ లాంటి వాటితో సేద తీరుతున్నారు. ఈ విచిత్ర వాతావరణపరిస్థితులలో జనం అతలాకుతలం అవుతున్నారు. రాబోయే ఏప్రిల్, మే నెలల్లో సూర్యుడి ఎండ ప్రతాపం భీకరంగా ఉండేలా ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఏది ఏమైనప్పటికి అత్యవసరమైతే బయటకు వెళ్ళాలనుకుంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.




# వెల్దిలో హనుమాన్ చాలీసా పారాయణం



రఘునాథపల్లి, మార్చి 19 ప్రభాతవార్త :
శ్రీ పరాభనామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోని శ్రీభవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈసందర్భంగా గత 20సంవత్సరాలుగా హనుమాన్ దీక్షను స్వీకరిస్తున్న రాసమల్ల మల్లేష్ ఆధ్వర్యంలో దేవస్థానంలోని శ్రీ అభయాంజనేయ స్వామికి చందనంఅర్పించి, ఆకుపూజలు నిర్వహించారు. భక్తులందరూ కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని సంకల్పించి స్వాములందరికి హనుమాన్ చాలీసా పుస్తకాలను పంపిణీ చేశారు. దీంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. ఈకార్యక్రమములో ఆలయ అర్చకులు తేజశర్మ, గురు స్వామి మారపాక దుర్గ ప్రసాద్, మండల దీక్షస్వాములు ఎడ్ల బాలరాజు, పెండ్లి హరిబాబు, ఆళ్ల రవి, నరసింహులు, అర్ధమండల స్వాములు ఎడ్ల చిన్నబాలరాజు, పెండ్లి శ్రీనివాసు, దొమ్మాట అశోక్, ఆరేళ్ల ఆంజనేయులు, చెరుకు సత్తయ్య, నాగరాజు, మోదుగు వేణు, ద్యావర రాజశేఖర్, శివ గణేష్, బాలరాజు, ఎడ్ల శ్రీనివాస్, చెరుకు అంజన్ కుమార్, యశ్వంత్ కుమార్, కొయ్యాడ తేజ గౌడ్, శ్రీకాంత్, ప్రణయ్, రజినీకాంత్, అభిరామ్, హనుమాన్ మాలధారణ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అలంకరణ



చిల్పూర్, మార్చి 19 ప్రభాతవార్త :
బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం శ్రీ పరాభవ నామసంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఉదయం శ్రీ స్వామివారిని ప్రత్యేక అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం 4. 30 గంటలకు దేవస్థాన అర్చకులు పంచాంగ శ్రవణము నిర్వహించారు. అ అన్నమయ్య సాహిత కళావికాస పరిషత్ కాజీపేట వారి ఆధ్వర్యంలో స్వామివారి సంకీర్తనలు గాత్ర కచేరి కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, ధర్మకర్త మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్యఅర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మండలగూడెంలో ఘనంగా ఉగాది వేడుకలు

రఘునాథపల్లి, మార్చి 19 ప్రభాతవార్త :



మండెలగూడెం గ్రామంలో సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ ఆధ్వర్యంలో అర్చకులు తేజ పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సుదర్శనం, సిద్దేశ్వర్, మల్లవ్వ, శ్రీశైలం, సురేష్, రాములు, సత్యనారాయణ, వెణుకుమార్, హరిప్రసాద్, హనుమాన్ స్వాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు




# పరాభవ నామ సంవత్సరంలో విజయాలే వరించాలి

## -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:

శ్రీ పరాభవ నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికి విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షి ంచారు. గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహాలో హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులతో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులు షడ్రుచుల ఉగాది పచ్చడిని అందరికి అందజేశారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే మధూకర్ మాట్లాడుతూ ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజలకు కలిసిమెలిసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. పరాభవ నామ సంవత్సరంలో మంథని నియోజకవర్గం ప్రజలందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని రైతులకు సరిపడా



సాగునీరు అంది పంటలు సంవృద్ధిగా పండేలా భగవంతుడి సాకారం అందాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ పరాభవ నామసంవత్సరంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కోదండ రామాలయంలో భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం లక్కారం గ్రామ శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో పరాభవ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, పంచాంగ పఠనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ అత్తే చంద్రమోళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీనివాస చారి కొత్త ఏడాది ఆదాయ వ్యయాలను, రాజపూజ్య అవమానాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకలో రమేష్, రవి, సారయ్యా, మధునయ్యా, కుమార్, నరేష్, శంకర్, రాజబాబు, ప్రసాద్, శ్రీనివాస్, సత్యం రెడ్డి, మల్లయ్యా, రాజ్ కుమార్, సదానందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జిఎం కార్యాలయంలో ఉగాది వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరంచుకుని జీ.ఎం. కార్యాలయ ఆవరణలో గురువారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సంవత్సర తీపి, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖ సంతోషాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. అంతే కాకుండా గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో అధిగమించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. వేడుకల్లో భాగంగా ఉగాది పచ్చడిని జీ.ఎం. కార్యాలయ ఉద్యోగులందరికీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి. మురళీ కృష్ణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటూజీఎం బండి సత్య నారాయణ, విభాగతిపతులు బి.వి. సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, జనార్ధనరెడ్డి, రాజారెడ్డి, సునీల్ ప్రసాద్, శ్యామల, లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

### -భక్తులతో కిట కిట లాడిన దేవాలయాలు

మంథని ప్రభాతవార్త:



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మంథనిలో భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం పలు దేవాలయాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణం లోని శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి ఆల యంలో, మహాలక్ష్మి ృ దేవాలయం లో, వేద పండితులు పంచాంగ శ్రవణాలు ఆలపించారు. గోదావరి తీరంలోని శ్రీ రామాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని వేడుకలు ప్రారంభమయ్యా యి. ఉగాది సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

## శ్రీ ఆదివారహ స్వామి సన్నిధిలో ఉగాది ఉత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:

కమాన్పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివారహ స్వామి క్షేత్రంలో ఉగాది ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాంగ శ్రవణాన్ని సముద్రాలవేణుగోపాలాచార్యులు ప్రజలకు వివరించారు. ఈవో కొసనకాంతరెడ్డి , ఆలయ ప్రధాన ఆచార్యులు కలకుంట్ల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన వాహనాలకు మరియు వాహనాలకు పలువురు పూజలు చేయించుకున్నారు. స్వామివారిని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ దంపతులు, ఆర్ జి త్రీ జి ఎం సుంకర మధుసూదన్, స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, తదితరులు పూజల్లో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం పలువురు ప్రసాద వితరణ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అలాగే గ్రామాల్లో



ఉగాది ఉత్సవాలను పండుగను ఘనంగానిర్వహించుకున్నారు తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం పిరమిడ్ వారు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయగా శివసేన సమితి ఆధ్వర్యంలో మజ్జిగను భక్తులకు అందించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా సెగ్గం రాజేష్

మంథని ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా సెగ్గం రాజేష్ ను నియమించారు. గురువారం జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు కు సెగ్గం రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రెండవ సారి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా చొప్పరి సదానందం

ముత్తారం, ప్రభాతవార్త:



కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం ఎన్నికయ్యారు. ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన చొప్పరి సదానందం రెండవ సారి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. చొప్పరి సదానందం గతంలో ఆయన కేశనపల్లి సర్పంచ్‌గా, మండల జడ్పిటిసిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్త స్థాయి నుంచి జిల్లా ఉపాధ్యక్షుని వరకు ఆయన ఎంతో చురుగ్గా వ్యవహరించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా తోట చంద్రయ్య

రామగిరి ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా రామగిరి మండల కేంద్రానికి చెందిన తోట చంద్రయ్య ను నియమించారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీను బాబుకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు తోట చంద్రయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్‌పార్టీపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, మార్చి19, ప్రభాతవార్త:

వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను కాంగ్రెస్‌పార్టీకి రుద్దుతున్న, కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని గొడవను, సంబంధం ఉన్నట్లు మాట్లాడుతున్న బిజెపి నాయకులను, ఖబర్దార్ అంటూ గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు. ఆయన కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆదివారం జరిగిన గొడవకు కాంగ్రెస్‌పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న తప్పుడుప్రచారాలు మానుకోవాలని అన్నారు. రిమాండ్‌కు పంపబడ్డ 16 మందిలో 12మంది బిఆర్ఎస్ నాయకులు ఉండగా కేవలం నలుగురు మాత్రమే కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని అన్నారు. చండూరులో బిఆర్ఎస్, బిజెపి నాయకులకు అక్రమ పొత్తులు ఉండడంతో బిఆర్ఎస్‌ను నిందించకుండా కేవలం కావాలనే కాంగ్రెస్ పార్టీపైన బురద జల్లుతూ కాంగ్రెస్ గుండాలంటూ మాట్లాడుతున్నారన్నారు. కావాలనే కోమటిరెడ్డి బ్రదర్స్, కోడి బ్రదర్స్‌పైన నిందలు మోపుతూ ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



జరిగిన 12 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 1970 మందికి కంటి ఆపరేషన్ చేయించారని, అందులో 400 కుటుంబాలకుపైగా బిజెపి కుటుంబాలే ఉన్నాయన్నారు. బిజెపి నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులు అన్నారు. డాక్టర్ జి. మనోహర్ రెడ్డి, నాగ వర్షిత్‌రెడ్డి కూడ వస్తే వారికి కూడా కంటి ఆపరేషన్ చేయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

చండూరులో ఉండే ప్రశాంత వాతావరణన్ని బిజెపి నాయకులు చెడగొడుతున్నారని బిజెపి నాయకులు రెచ్చగొడితే సహించేది లేదని అన్నారు. త్వరలోనే అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి తిరిగి చండూరులో ప్రశాంత వాతావరణ నెలకొలుపుతామన్నారు. తను పోటీ చేసిన 06 వ వార్డులో బిజెపి, బీఆర్ఎస్ నాయకులు అక్రమ పొత్తు పెట్టుకుని బిజెపి బిఆర్ఎస్ నాయకులు నన్ను ఓడించాలని చూశారని తెలిపారు. ప్రజల దీవెనతో 485 ఓట్ల మెజార్టీతో గెలుపొందానని గుర్తు చేశారు. గొడవలు ఉన్న 12మంది బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన వారని తెలిపారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా సమావేశంలో చూపించారు.

డాక్టర్ జి. మనోహర్‌రెడ్డి నియోజకవర్గ బిజెపికి పట్టిన దరిద్రమని మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు విమర్శించారు. ఆయనకు ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. బిజెపి నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు అంచులకు వచ్చారని గుర్తు చేశారు. గొడవకు కారణమైన దోటి కిరణ్ ఇసుక వ్యాపారి అని తుమ్మలపల్లి జాతరలో జరిగిన చిల్లర పంచాయతీని గొడవలు రాజకీయ వరకు తీసుకువచ్చి పార్టీలకు రుద్దారని అన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి గొడవలో లేని వారిని కూడా రిమాండ్ పంపించారని తెలిపారు. ఎదుటి వర్గానికికూడా దెబ్బలు తగిలాయని, కానీ పోలీసులు వారి ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు. దళితుడి పైన దాడి జరిగితే కనీసం పోలీసులు పిటిషన్ కూడా తీసుకోలేదు అన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరగకపోతే అతి త్వరలోనే పట్టణ బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కౌన్సిలర్లు కటకం రమేష్, బుషిపాక వాసు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, భీమనపల్లి శేఖర్. ఐతరాజు మల్లేష్, సంకోజు బ్రహ్మం, బొమ్మరబోయిన వెంకటేశం ఇరిగి వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి, హైమద్, పందుల సత్యం, లతీఫ్ పాషా, ఖలీల్, జన్ను, వెంకన్న, దశరథ, నాగరాజు, రవి, బోడ వెంకటేశం, కారింగు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లపై నజర్

(పరకాల ప్రభాతవార్త)

పరకాల మునిసిపాలిటీ పరిధిలో పన్ను వసూళ్లపై అధికారులు దృష్టిసారించారు. మరో 12 రోజుల్లో 202526 ఆర్థిక సంవత్సరం ముగియనున్నది. దీంతో పురపాలక సంఘం అధికారులు ఆస్తి పన్నుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మార్చి చివరి నాటికి బకాయిలు వసూళ్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించడంతో సిబ్బంది ఆ దిశగా ముమ్మర వసూళ్లకు సిద్ధమయ్యారు. మున్సిపల్‌కు ప్రధాన వనరు ఆస్తి పన్ను వసూళ్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని పురపాలక సంఘం నిమగ్నమైంది. మొండి బకాయిదారుల వివరాల జాబితా ఇప్పటికే సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నివాస, వాణిజ్య సముదాయలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బకాయిలు ఉన్నాయి. పన్నులు వసూలు చేయడానికి బిల్ కలెక్టర్లతో కూడిన ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. పట్టణంలో 22 వార్డులు ఉండగా నివాస గృహాలు, వ్యాపార వాణిజ్య సముదాయలు కలిపి 10 వేల కు పైగా ఉన్నాయి. పరకాల మున్సిపాలిటీలో వందశాతం ఆస్తిపన్నులను మార్చి 31లోగా వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకటరెడ్డి తెలిపారు. పట్టణ ప్రజలు ఆస్తిపన్నులను, బకాయిలను వెంటనే చెల్లించి వడ్డీ భారం పడకుండా చూసుకోవాలని, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. బకాయిలను చెల్లించకుంటే మున్సిపల్ ఆర్ఆర్ చట్ట ప్రకారంగా ఆస్తులను జప్తు చేస్తామని, అంతవరకు రాకుండా పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు. ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్స్ లేని వాణిజ్య సముదాయాల యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకొవాలని కోరారు. వ్యాపారుల వద్దకు వెళ్లి ట్రేడ్ లైసెన్స్ ను పరిశీలిస్తున్నారు. లైసెన్స్ లేని వారిని తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు. పురపాలక సంఘం తయారు చేసిన ప్రత్యేక యాప్ ద్వారా లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకొని దాని ద్వారానే లైసెన్స్ ఫీజు కట్టించుకుంటున్నామని తెలిపారు. 202627 ఆర్థిక సంవత్సరానికి ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించి వ్యాపారులు రసీదు, లైసెన్స్ ధ్రువీకరణ పత్రం పొందాలని ఆయన సూచించారు. ఏప్రిల్ నుండి 25 శాతం అపరాధ రుసుము విధించబడుతుందని ఆయన హెచ్చరించారు.

## రంజాన్ తోఫాను ముస్లింలకు అందించాలి

### మైనార్టీ సెల్ అధ్యక్షుడు బియాభాని

పరకాల మార్చి 19 (ప్రభాత వార్త)

ముస్లింలకు గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన విధంగానే రంజాన్ తోఫా అందజేయాలని బిఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి బియాబాని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ముస్లింలకు అన్నివిధాల సంక్షేమ పథకాలను అందజేసి మేలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింలను పూర్తిగా విస్మరించడంతో పాటు వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని నిరుపేద ముస్లింలకు ఇచ్చే కానుకల (తోఫా) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిబంధనలను గాలికొదిలేసి అధికార పార్టీ నేతలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ముస్లింలకు దక్కిన సముచిత గౌరవం కాంగ్రెస్ పాలనలో కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు దాటినా పేద ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వలేదన్నారు. ఆడపిల్లలకు పెండ్లి జరిగితే గత సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంతో రూ.1,16,000 అందించే వారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆ నగదుతోపాటు తులం బంగారం కూడా ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నదని, ఇప్పటివరకు ఒక్క బంగారం ముక్క కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పేదలు ప్రశాంతంగా నిద్రించే పరిస్థితి లేదని అన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌ను చూసి అన్ని వర్గాల ప్రజలు భయపడుతున్నారని విమర్శించారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత



శాయంపేట, మార్చి 19 (ప్రభాతవార్త):

మండలంలోని మైలారం గ్రామంలో పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా బయటపడింది. ఈ ఘటనలో ఒకరిని అరెస్టు చేసి, ట్రక్‌తో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేష్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్ మండలం కామారం గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి చిరంజీవి తన గిళి24గి0105 నంబర్ గల ట్రక్‌లో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా 28 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, లూలీనా పాల్గొన్నారు.

## చిన్నారి గుండె కు సమస్య... ఆదుకున్న కూడా చైర్మన్

(పరకాల ప్రభాతవార్త)



నిరుపేద కుటుంబం గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న చిన్నారికి శస్త్రచికిత్స చేయించలేని పరిస్థితి వారిది. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి వరంగల్ కూడా చైర్మన్, హన్మకొండ డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి అండగా నిలిచారు. ఆపరేషన్ చేయించేందుకు సాయం చేసి ఆ చిన్నారి గుండెకు ప్రాణం పోసి మానవత్వం చాటుకున్నారు. వివరాలోకి వెళ్తే.... పరకాల పట్టణానికి చెందిన బొచ్చు శరత్ చైతన్య దంపతుల 6 నెలల చిన్నారి రుత్వికకు గుండె సంబంధిత సమస్య ఉండడంతో అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయించాలని వైద్యులు తెలిపారు. వైద్యానికి అవసరమైన ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబం దిక్కుతో తన స్థితిలో కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డిని కలిసి తమ ఆవేదన వివరించారు. తక్షణమే స్పందించిన ఇనగాల వెంకటరామరెడ్డి అపోలో ఫౌండేషన్ హృదాన్ ప్రోగ్రాం ద్వారా ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో ఆ చిన్నారికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించారు. ప్రస్తుతం ఆ చిన్నారి కోరుకుంటున్నాట్లు వైద్యులు తెలిపారు. తమ బిడ్డకు పునర్జన్మ ప్రసాదించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డికి చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ వద్ద పంచాంగ శ్రవణం

రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త

రాజపేట గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం సర్పంచ్ కోయ మధు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. నూతన సంవత్సరం ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

తుర్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో గురువారం



ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉదయం నుండి అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి శ్రద్ధలతో నూతన పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరానికి ప్రజలు వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి ఉగాది పచ్చడి తయారు చేసుకుని షడ్రుచుల పచ్చడి సేవించారు. ఇంటింటికి తోరణాలు కట్టుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తుర్కపల్లిలో పోలీస్ స్టేషన్లో ఎస్సై తకియోద్దీన్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నిర్వహించి పచ్చడను తయారుచేసి పంపిణీ చేశారు .

# ఘనంగా ఠాను నాయక్ 76వ వర్ధంతి వేడుకలు

<ins>గోవిందరావు పేట ప్రభాతవార్త</ins>

మండలంలోని గురువారం దుంపెల్లి గూడెం గ్రామంలో ఠాను నాయక్ 76వ వేడుకలు గ్రామ సర్పంచ్ భానోత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందు నాయక్ హాజరై మాట్లాడుతూ, మట్టిలో పుట్టిన నిప్పు, కామ్రేడ్ ఠాణు నాయక్ 76వ వర్ధంతి మార్చి 19వ తేదీ (ఉగాది రోజు)న తెలంగాణ రాష్ట్రంలో వాడవాడన ప్రతి పల్లెలో, తండాల్లో వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరుపుకుంటామని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం జనగామ తాలూకా మట్టిలో పుట్టిన నిప్పు, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దేశ్ముఖ్ ల, ధొరల, భూస్వాముల



ఆగడాలకు, అరాచకాలకు, దోపిడీకి, అణిచివేతకు ఎదురు నిలిచి పోరాడిన ధీరుడు, గడీల నుంచి ధొరలను తరిమి కొట్టిన ధీరుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఆధ్యుడు కామ్రేడ్ ఠాణు నాయక్ ను 1950 మార్చి 19వ తేదీ (ఉగాది రోజు)న మొండ్రాయి గడిలో చిత్రహింసలు పెట్టి, తుపాకులతో అతికిరాతకంగా తూట్లు పడేల కాల్చిచంపి దొరలు కక్షతీర్చుకున్నారు. 75 సంవత్సరాల తర్వాత 2026 మార్చి 19వ తేదీన యాదృచ్ఛికంగానే ఉగాది పండుగ నాడు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లక్నవరం సర్పంచ్ భానోత్ సీతారాం నాయక్, బాలాజీ నగర్ సర్పంచ్ గాంధీ, రాంనగర్ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్, వార్డ్ నెంబర్లు స్వప్న సురేష్ నాయక్, ప్రతాప్ సింగ్ రవి, మెరిట్ స్కూల్ యాజమాన్యులు పోరిక రవి కిరణ్, గ్రామస్తులు సారయ్య నాయక్, వినోద్ కుమార్, అజ్మీర సమ్మయ్య, భూక్యా రవి, గాయూత్ సభ్యులు వంశీ, ఈశ్వర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నేడు ఇంటర్మీడియట్ మూడవ విడత మూల్యాంకనం ప్రారంభం

<ins>జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:</ins>

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 20 .03.2026 శుక్రవారం నుండి మూడవ విడత మూల్యాంకనము ప్రారంభమవుతుంది అని క్యాంప్ ఆఫీసర్ బి నారాయణ తెలిపారు మూడవ విడతలో వృక్ష శాస్త్రము, జంతుశాస్త్రం, వాణిజ్య శాస్త్రం , చరిత్ర సబ్జెక్టులలో మూల్యాంకనము ప్రారంభించబడుతుంది ప్రభుత్వ, ప్రైవేటు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, మైనారిటీ కళాశాల, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, కస్తూర్బా గాంధీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు పై సబ్జెక్ట్స్ బోధించేవారు విధిగా మూల్యాంకన కేంద్రంలో పనిచేయుటకు ఉదయము 10 గంటలకు హాజరుకావలెను. మీ కళాశాల లాగిన్లలో గల ఆర్డర్స్ను డౌన్లోడ్ చేసుకుని ప్రిన్సిపాల్ ద్వారా రిలీవింగ్ ఆర్డర్ను తీసుకొని 20.03.2026 శుక్రవారం రోజున హాజరు కాగలరు. ఎవరైనా అధ్యాపకుల ఆర్డర్స్ కళాశాల లాగిన్లలో గనక లేనప్పుడు కళాశాల నుండి రిలీవింగ్ ఆర్డర్తో క్యాంప్ ఆఫీసర్ ని సంప్రదించగలరు మూల్యాంకన విధులలో ఎవరికి మినహాయింపు లేదని ఆర్డర్స్ వచ్చిన ప్రతి ఒక్కరూ విధులలో చేరవలసిందిగా టి జి బి ఐ ఇ నిబంధనల ప్రకారం విధులలో పాల్గొనని వారి పై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీ రామాంజనేయ దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక

<ins>జూలపల్లి, ప్రభాతవార్త:</ins>

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గురువారం శ్రీ రామాంజనేయ దేవస్థాన కమిటీ నూతనంగా ఉగాది పర్వదినం సందర్భంగా అబ్బాపూర్ గ్రామ ప్రజల సమక్షంలో ఎన్నుకోబడింది. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులు సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, అధ్యక్షులు గన్ను లక్ష్మారెడ్డి , ఉపాధ్యక్షులు మారం నాగరాజు, గాండ్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గన్ను సత్యనారాయణ, కోశాధికారిగా పసునుంటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా కచ్చు శంకరయ్య, గాండ్ల రాజు, ప్రధాన కార్యదర్శి గా జంగం చంద్రమోళి, పెద్దిరెడ్డి గంగారెడ్డి, జెల్ల హరీష్, కార్యవర్గ సభ్యులుగా గుడిశెల నరసయ్య, కత్తెర్ల వెంకటయ్య, గన్ను మోహన్ రెడ్డి, చిప్ప శంకరయ్య, పబ్బాల శంకరయ్య, సిపెల్లి అంజయ్య, జన్నారం భాస్కర్, బొమ్మనవేణి అంజయ్య ఎన్నుకోబడినారు. ఈ కమిటీ సమక్షంలో ఈనెల 27వ తేదీన సీతారాముల వారి కళ్యాణం నూతనంగా అబ్బాపూర్ గ్రామంలో జరుపబడుతుంది. కావున అబ్బాపూర్ గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల రామభక్తులు వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షి ంచి సీతారాముల వారి కృపకు పాత్రులు కాగలరు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి సన్మానం

<ins>చందుర్తి ప్రభాతవార్త</ins>

ఉగాది సందర్భంగా తెలంగాణ సాహితీ సంస్థ కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహించిన కవి సమ్మేళనం లో చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సంపతి రమేష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు కవిత గానానికి ప్రశంసిస్తూ సన్మానం చేశారు, ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ సమాజ చైతన్యంలో కవులు, రచయితల పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. సమాజ గమనానికి గమ్యానికి దిశానిద్దేశం చేస్తూ స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. సాహితి సంస్థ ప్రధాన కార్యదర్శి మనవాడ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్, మాడుగుల రాములు, 19 డివిజన్ కార్పొరేటర్ చైతన్య గౌడ్ పాల్గొన్నారు,

## ఉగాది కవి సమ్మేళనం

<ins>కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :</ins>

పట్టణంలోని టీచర్ క్లబ్ లో పరాభవ ఉగాది కవిగాయకుల సమ్మేళనం స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కవులు గాయకులు పాడిన పాటలు, పద్యాలు, చెప్పిన కవితలు ఆహుతలను ఆకర్షింపజేశాయి. పది సంవత్సరాల నుంచి స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాలను నిర్వహించుకోవడం, అందులో భాగంగా కోరుట్ల లో కొత్త రచయితలను పరిచయం చేస్తూ ప్రోత్సహించడం అభినందనీయమనని పలువురు కొనియాడారు. అనంతరం కవులు, రచయితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు నేరెళ్ల రామకృష్ణమూర్తి, ఓటారికారి చిన్న రాజన్న, మనోహరాచారి, కవిత, శ్యాంసుందర్, గౌతమ్, లింగం, చంద్రశేఖర్, భూమేశ్వర్, పుష్పలత, వెంకటేశ్వర్, శ్రీనివాస్, నరేందర్, జయంత్, చిన్నన్న, శంకరాచారి, శివానందం, విశ్వనాథం, స్వామి, గంగాధర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

<ins>రామడుగు ప్రభాతవార్త:</ins>

మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్షి ్మ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల విందుగా నిర్వహించారు ఈ మేరకు వేద పండితులు కూర్మాచలం శ్రీనివాసాచార్యులు బైరి శ్రీకరాచార్యులు కూర్మాచలం రత్నాకరాచార్యులు కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని అపురూపంగా నిర్వహించి భక్తుల కు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా స్వామివారి విశిష్టతను కళ్యాణ మహోత్సవ ప్రాధాన్యతను వేదాలను చదువుతూ అత్యంత ప్రశస్తిగా కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ కమిటీ గ్రామస్తులు ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి విరాళం

<ins>రామడుగు ప్రభాతవార్త:</ins>

రామడుగు మండలంలోని వెంకట్రావుపల్లి అనుబంధ గ్ర్రామ క్రిష్టంపల్లి లో స్వయంభు గా వెలిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన సామాజిక వేత్తతూడి లచ్చన్న ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం ఇరువై వేల రూపాయలు ఆలయ కమిటీ కీ విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తి సమతా మధు ఉప సర్పంచ్ బద్దం లక్ష్మారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ తోట మహేందర్ ఆలయ కమిటీ సభ్యులు టి ఎల్ యువసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ములుగు వార్త

## మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

<ins>గోవిందరావుపేట ప్రభాతవార్త</ins>



మండలంలోని అన్ని గ్రామాలలో చాల్వాయి, గోవిందరావుపేట, పసర, అలాగేపది హేను గ్రామపంచాయతీలలో ఉగాది పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పురస్కరించుకొని గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పసర రామాలయంలో, గోవిందా రాజు ఆలయంలో, రామాలయంలో, అలాగే చల్వాయి ఆలయంతో పాటు పలు, గ్రామాల్లోని దేవాలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై

<ins>ప్రభాత వార్త ఏటూర్ నాగారం నాగారం మార్చి 19 :</ins>



మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం స్థానిక ఎస్సై మహేష్ శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడిని అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ, ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఎస్సైకి అందజేశారు. త్వరలో జరగనున్న శ్రీరామ నవమి జాతర విషయాలను ఆలయ ధర్మ కర్తలు ఎస్సైకి వివరించారు. అనంతరం ఎస్సైని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, దర్మకర్త చిత్తుబొత్తుల సదానందం, మాజీ చైర్మన్ మోడెం రమేష్, సిద్దు, పాల్గొన్నారు.

## జువ్వాడి భవన్ లో పంచాంగ శ్రవణం

<ins>కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :</ins>



పరాభవ నామ ఉగాది పండుగను పురస్కరించు కొని కోరుట్ల పట్టణం జువ్వాడి భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో అర్చకులు ఉగాది పంచాంగ శ్రవణం చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు అన్ని రాశుల వారి ఫలాలను వివరించారు. పరాభవ నామ సంవత్సరం వర్షాలు అధికంగా పడతాయని, పంటలు పంటలు చాలా మంచిగా పండి రైతులకు మంచి గిట్టుబాటు ధర వస్తుందని తెలిపారు. పశువులు ద్వారా పాల ఉత్పత్తి అధికంగా పెరుగుతుందని, పాలు పెరుగుకు మంచి రేట్లు వస్తాయని, అన్ని రాశుల వారికి రాశుల వారిగా ఫలితాలను వివరిస్తూ ఈ సంవత్సరం రాజు గురువు పై ఉన్నందున అందరూ అ దత్తాత్రేయ స్వామి ఆశీర్వాదం తీసుకుంటూ దక్షి ణామూర్తి స్తోత్రాలు, ఆంజనేయస్వామి, శివ కేశవుల ఆశీర్వాదం ముందుగా నవగ్రహాల ప్రదక్షి ణలు తప్పకుండా చేస్తూ శివ కేశవులు దత్తాత్రేయ స్వామి సుబ్రహ్మణ్య స్వామి అమ్మవారి ఆశీర్వాదం ఉన్నట్లయితే అన్ని శుభాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మాజీ జడ్పిటిసి కొంతం రాజం, మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు పవిత్ర మాసం రంజాన్

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:



ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాబు రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. జైపూర్ మండలానికి 350 మంజూరు చేయగా ఇందారం గ్రామానికి 250 కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ ను ప్రారంభించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎ జోన్ లో గల బిలాల్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**-అధిక సంఖ్యలో వాహన పూజలు .**

**-సాంప్రదాయ పద్ధతిలో ఆలయానికి మేకపోతుల రకాలు**

ఓదెల ప్రభాత వార్త

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు గురువారం ఉగాది పండుగ పర్వద్నిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు పోటెత్తారు ఉగాది పండుగ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఉగాది పండుగ పర్వదినాన వివిధ ప్రాంతాల నుండి ఆలయానికి అధిక సంఖ్యలో వాహనాలు తీసుకువచ్చి వాహనా పూజలు నిర్వహించారు అలాగే ఉగాది పండుగ సందర్భంగా ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన యాదవ కులస్తుల ఆధ్వర్యంలో సంప్రదాయంగా గత 40 సంవత్సరముల నుండి ఆనవాయితీగా వస్తున్న మేకపోతుల రథం తో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు అదేవిధంగా



యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లికార్జున స్వామి కి చల్లా పెరుగు తీసుకువచ్చి భక్తులకు పంచిపెట్టారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం తో పాటు వివిధ గ్రామాల ఆలయాల్లో ఉగాది పండగ సందర్భంగా పంచాంగ శ్రవణం చేశారు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, మాజీ జెడ్పిటిసిలు గంట అక్షి త రాములు యాదవ్,ఈవో బి సదయ్య, ధర్మకర్తలు శ్రావణ్ కుమార్ జంగ కొమురయ్య తీర్థాల రాజారాం కటుకూరి సమ్మిరెడ్డి జీలుగ రవీందర్ తో పాటు ఇతర ధర్మకర్తలు జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి ఆలయానికి వచ్చిన భక్తుల సమక్షంలో వేద పండితులు, అర్చకులు భవాని లు వివిధ పేర్ల మీద పంచాంగంలో వివిధ రాశి ఫలాల గురించి తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు

## పెద్దపల్లి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

**మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆకాంక్షి ంచారు. గురువారం పెద్దపల్లి శాంతినగర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పంచాంగ శ్రవణ పఠనానికి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు, అర్చకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ నెల 27 శుక్రవారం రోజున జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ లగ్న పత్రికను అర్చకులు చైర్మన్‌కు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముడుసు రాంరెడ్డి, సాంబిరెడ్డి, సారధి రెడ్డి, అనిల్ రెడ్డి, దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆమనగంటి శ్రీనివాస్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి రథోత్సవం

ఉగాది పూట భక్తులకు దర్శనమిచ్చిన స్వామి

మంగళ హారతులతో స్వాగతం పలికిన భక్తులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నకేశవ స్వామి రథాన్ని ఆలయ అర్చకులు ఊరేగించారు. గురువారం మండలంలోని సుద్దాల గ్రామంలో చెన్నకేశవస్వామి వ్రతంపై పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారికి మంగళహారతులతో భక్తులు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రతి ఏటా పండుగా సందర్భంగా భక్తుల కోసం స్వామివారు ఊరేగింపుగా మంగళ వాయిద్యాల,భక్తుల భజన సంకీర్తనల మధ్య రథంపై బయలుదేరారు. ఇక్కడ సర్పంచ్ నాగరాజ్, ఉప సర్పంచ్ సాయి, ఆలయ అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, కిష్టయ్య, చక్రపాణి, వేణు, వార్డు సభ్యులు ఉన్నారు

## డీసీసీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేశ్ నియామకం

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుంది

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ సారథ్యంలో పూర్తి స్థాయి నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఇందులో భాగంగా మంథని ప్రాంతానికి చెందిన సెగ్గెం రాజేశ్‌ను జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సెగ్గెం రాజేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, డీసీసీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టితో జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో మంథని మాజీ ఎంపీటీసీగా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు.

## బిజెపి కార్యాలయంలో ఉగాది వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని బిజెపి కార్యాలయంలో గురువారం వైభవంగా ఉగాది వేడుకలను నిర్వహించారు. తీగుల్ల శ్రీకాంత శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ పరాభవ ఉగాది నూతన సంవత్సరంతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, చంటి మహేష్, అంజిబాబు, బిజెపి కౌన్సిలర్లు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగలను గురువారం ఘనంగా నిర్వేహించారు. సాయంత్రం 4:30గంటలకు ఆలయ ప్రాంగణంలో జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ పంచాంగ పఠనం నిర్వహించగా, విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో రమాదేవి చేతలు మీదుగా పండితులకు, అర్చకులకు సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అర్చకులు స్వామివారి శేష వస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మకు బోనాల నివేదనలు.

. వరాలు ఇచ్చే దేవతకు నీరాజనాలు...

. ఎర్రమ్మ తల్లి ఉత్సవాలు...

**. ఆత్మకూర్, ప్రభాత వార్త మార్చి 19**

భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన రేణుక ఎల్లమ్మ దేవతకు మహిళలు బోనాల మొక్కులు చెల్లించుకుని మనసారా వేడుకుంటారు. మంగళవారం ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలలో రెండవ రోజు ప్రతి ఇంటి ఇంటి నుంచి మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి బోనాలు తయారు చేసుకుని పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, కుడుక, పోక ఖర్జూర పండ్లు, బెల్లం శాఖ పట్టుకొని కుటుంబాల సమేతంగా డబ్బు చెప్పులు, మేళ తాళాలు, శివసతుల పూనకాలతో వెళుతున్న మహిళలకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నీళ్లు ఆరగించి మనసారా వేడుకుంటున్నారు. గ్రామం నుంచి దేవాలయం వరకు దారి పొడుగునా కొబ్బరికాయలు కొడుతూ బోనాలకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. రాత్రి వరకు దేవాలయం చేరుకొని విశేష పూజలను పంబాల పూజారులు నిర్వహించి రేణుక ఎల్లమ్మ దేవతకు మొక్కులు మహిళలు చెల్లించుకుంటారు. భక్తులను చల్లంగా చూస్తే చల్లని తల్లి రేణుక ఎల్లమ్మ అనుగ్రహం కలగాలని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష పూజలను నిర్వహిస్తారు సాయంత్రం నుండి తెల్లవారు జాము వరకు నిర్వహించే పూజలో పాల్గొని భక్తులు తన్మయం చెందుతారు. అమ్మ ఆశీస్సులు ఉంటే విజయం మాదేనని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఈ ఉత్సవాలకు నీరుకు ళ్ళ గ్రామానికి చెందిన భక్తులే కాకుండా మండలం జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తుంటారు. గురువారం రోజున ఎర్రమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తడక నీరాజ శ్రీనివాస్ గౌడ్, పైడిపెల్లి సాంబయ్య గౌడ్, గోడిశా ల మధు గౌడ్, పెరుమాండ్ల మహేందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.




## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత

**శాయంపేట, మార్చి 19 (ప్రభాతవార్త):**



మండలంలోని మైలారం గ్రామంలో పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా బయటపడింది. ఈ ఘటనలో ఒకరిని అరెస్టు చేసి, ట్రక్‌తో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేష్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్ మండలం కామారం గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి చిరంజీవి తన గిళీ24గి0105 నంబర్ గల ట్రక్‌లో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా 28 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, లూలీనా పాల్గొన్నారు.

## ఘనంగా పరాభవ నామ ఉగాది వేడుకలు

( పరకాల ప్రభాతవార్త )

ఆలయాల్లో ప్రత్యేక పూజలుపంచాంగ శ్రవణాలుపాల్గొన్న భక్తులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని వేద పండితులు పంచాం గం పఠించి, రాశుల ఫలితాలు వివరించారు. పట్టణంలోని అన్ని దేవాలయాల్లో, కాలనీల్లో పంచాంగ శ్రవణాన్ని పఠించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. దేవాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్చనలు, అభిషేకాలు, సహస్రనా మార్చన, హోమాల వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా, ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. రైతులు, కుటుంబంలోని మహిళలతో కలసి నాగలికి, కాడెడ్లకు ప్రత్యేక పూజలు చేశారు. తమ పొలాల్లో దుక్కి దున్ని, పశువుల గెత్తం చల్లారు. అక్కడి నుంచి వచ్చిన తరువాత గోమాతలకు పూజలు చేసి... ఆలయాలకు వెళ్లారు. అనంతరం ఇంటి ఆడపడుచులు, అల్లుళ్లు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి విందు భోజనాలు చేశారు. పొలాలు దున్న డానికి, నాటుబళ్లు లాగడానికి



గతంలో ఉన్న మాదిరిగా ఇప్పుడు పశువులు పెద్దగా కని పించడం లేదు. ట్రాక్టర్ల ద్వారానే దుక్కిదున్ను తున్నారు. ఏరువాక ముహూర్తం కోసం తయారు చేయించిన నాగలికి పసుపు, కుంకుమ బొట్లు పెట్టి, మామిడి తోరణాలు కట్టి పూజలు చే యడం విశేషం. ఉగాది పర్వదినాన పండితు లు నిర్ణయించిన ఏరువాక ముహూర్తాన్నే తామంతా ఉగాదిగా పరిగణిస్తామని స్థానికులు చెబుతున్నారు. పూర్వీకుల నుంచీ ఇదే ఆచారం కొనసాగుతోందని అంటున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.

**శాయంపేట, మార్చి 19 (ప్రభాతవార్త):**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పరిసరాల్లో సిగరెట్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తప్పవని శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రంజిత్ రావు హెచ్చరించారు. గురువారం ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం... పత్తిపాక గ్రామంలో నమ్మదగిన సమాచారం ఆధారంగా సుధాకర్, అన్నపూర్ణ కిరాణా దుకాణాల్లో తనిఖీలు చేపట్టగా, పాఠశాల నుండి 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దుకాణాల్లో ఉన్న సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.ప్రభుత్వ పాఠశాలల సమీపంలో సిగరెట్ విక్రయం నిషేధమని, ఇలాంటి ఉల్లంఘనలు పునరావృతమైతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## పొగాకు రహిత ప్రాంతాలుగా విద్యాసంస్థలు

**కాజీపేట్,మండల్(ప్రభాతవార్త)మార్చి19**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఉత్తర్వుల ప్రకారం సిగరెట్లు,ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం(సిఓటిపిఏ),2003లోని సెక్షన్ 6(బి)ప్రకారం, ఏదైనా విద్యా సంస్థకు 100 గజాల(91 మీటర్ల) పరిధిలో సిగరెట్లు అన్ని ఇతర పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధించబడింది. ఈ చట్టం విద్యార్థులను పొగాకు వినియోగం నుండి రక్షించడమే లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాలల సమీపంలో తప్పనిసరిగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది.మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్, సిబ్బందితో కలిసి మడికొండ పరిధిలో ఆరు కేసులు నమోదు చేశారు.పొగాకు వాడకాన్ని తొలగించడం, ఆరోగ్యకరమైన యువతను తయారు చేయడం ఈ చర్యల యొక్క ముఖ్య ఉద్దేశ్యం,అన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**ఐనవోలు,ప్రభాతవార్త**



చెరువులో జారి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హ నుమకొండ జిల్లా ఐనవోలు మండలం ముల కలగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.ఎస్సై పస్తం శ్రీ నివాస్ తెలిపిన వివరాల ప్ర కారం ములకలగూడెం గ్రామా నికి చెందిన జక్కుల రాజు(42 )అనే వ్యక్తి గురువారం తన గొ ర్రెలను కడిగేందుకు చెరువు వద్దకు వెళ్లాడు.ఈ క్రమంలో ప్ర మాదవశాత్తు కాలు జారి చె రువులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.ఇది గమనిం చిన తోటి సహచరులు కుటుం బ సభ్యులకు సమాచారం అం దించారు.గ్రామస్తులు,పోలీసు లు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం వరం గల్ ఎంజిఎం ఆసుపత్రికి తర లించారు.మృతుడి భార్య జ క్కుల రేణుక ఇచ్చిన దరఖా స్తు పై కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తె లిపారు.మృతుడికి ఒక కూతు రు,ఇద్దరు కుమారులు కలరు.

## పేదల సొంతయింటి కళ సాకారమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త**

పేద ప్రజల సొంతయింటి కళను సాకారం చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. గురువారం ఉగాది పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు లబ్ధిదారులు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభం చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించినట్లు పేర్కొన్నారు. త్వరలో పట్టణ ప్రాంత పేదలు మరో 2500 ఇండ్ల నిర్మానానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదల అభివృద్ధి విస్మరించి కమిషన్ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది అన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## వాసవి క్లబ్ అధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు



**హసన్ పర్తి, మార్చి 19, ప్రభాతవార్త.**

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం పురస్కరించుకొని, హసన్ పర్తిలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో వాసవి క్లబ్ అధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం పురోహితులు దహగం రమేశ్ శర్మ అధ్వర్యంలో నిర్వహించగా, ఆయన పంచాంగ పఠనంలో ఈ సంవత్సరం గురువు రాజుగా, కుజ గ్రహాలు మంత్రిగా ఉండడం వల్ల పాలకులు కర్మ యుక్తులు, ధర్మ యుక్తులు అవుతారని, ప్రజలు సుభిక్షంగా జీవిస్తారని అన్నారు. అదే విధంగా రాశి ఫలాలు, కాల మాన పరిస్థితులు, రాష్ట్ర, దేశ పరిస్థితులు, అతివృష్టి అనావృష్టి, వివాహాది శుభకార్యముల ముహుర్తాలు తదితర అనేక విషయాలు తెలియ జేశారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది అయిన ఉగాది ప్రతి కుటుంబానికి, ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని, షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఉగాది పచ్చడి, జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీకాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగమల్ల మాధవ శంకర్, భీష్మనాథం, సుధీర్, శంకర్, శ్యాం సుందర్, నాగేందర్, నటరాజ్, పృథ్వీరాజ్ గుప్తా, రవి, కృష్ణమూర్తి, సదాశివుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణి చేశారు.

# ప్రజా పాలనతోనే ప్రగతి సాధ్యం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## వర్ధన్నపేటలో మురుగు కాలువల శుద్ధీకరణ పనులు ప్రారంభం



**వర్ధన్నపేట/మార్చి 19 ప్రభాత వార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. 8వ వార్డులో మురుగు కాలువల శుద్ధీకరణ పనులను స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా మినీ జేసీబీని నడిపి, కాలువల్లోని చెత్తను తొలగించి ట్రాక్టర్లో వేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. పట్టణంలో త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని డ్రైనేజి నీరు పొలాల్లోకి వెళ్తున్నాయని రైతులు తెలియజేస్తున్నారు. కావున అసెంబ్లీ సమావేశాల తర్వాత రైతులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. డ్రైనేజీ నీటిని ఆకేరు వాగులో కలిపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**అక్రమాలకు తావులేదు ఎమ్మెల్యే హెచ్చరిక**

గతంలో మున్సిపాలిటీలో ఉద్యోగాల పేరుతో జరిగిన నగదు వసూళ్లపై ఎమ్మెల్యే నాగరాజు తీవ్రంగా స్పందించి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తామని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి రాజేందర్, కమిషనర్ సుధీర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైన సురేష్, ఎద్దు సత్యం, పులి శ్రీనివాస్, సమ్మెట సుధీర్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

### పలు దేవాలయాల్లో పూజలు, రేణుక ఎల్లమ్మ గుడిలో ఉగాది పచ్చడి, ప్రసాదం పంపిణీ

**చిట్యాల మార్చి 19 ప్రభాతవార్త :**



మండలంలో నూతన సంవత్సరం ఉగాది పర్వదినం (శ్రీ పరాభవ నామ సంవత్సరం) వేడుకలు గురువారం ప్రజలు ఆయా దేవాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో పాడిపంటలు బాగుగా పండి, పిల్లా పాపలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, దేవాలయంలో ప్రజలు వేడుకున్నారు. అనంతరం నూతన పంచాంగ శ్రవణం పూజారులు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి, గీతా కార్మికులకు, ప్రజలకు, ఉగాది పచ్చడి, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోచిట్యాల ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్, నాలుగో వార్డ్ మెంబర్ తవుటం నవీన్, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రాజు, సభ్యులు గుర్రపు రాజు, బుర్ర నరేష్, బుర్ర రాజ్ కుమార్, ఆముదాలపల్లి శ్రీనివాస్, కుల పెద్దలు, గీత కార్మికులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై సతీష్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, మార్చి 19ప్రభాతవార్త :**

నూతనంగా ఇటీవల ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై పోచంపల్లి సతీష్ ను కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై సతీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెక్ట్ సెల్ మండల అధ్యక్షుడు నందరాజు నాయక్, భావుసింగ్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బేతి ఐలయ్య, నాయకులు మేడిపల్లి వెంకటేశ్వర్లు, పశువుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతను పట్టించుకోని ప్రభుత్వం

### జనసేన పార్టీ జయశంకర్ జిల్లా నాయకులు,దేవేందర్

**చిట్యాల మార్చి 19 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని జనసేన పార్టీజయశంకర్ జిల్లా నాయకులు, కంకణాల దేవేందర్, ఆరోపించారు . గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన, ప్రజల సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చ జరగాలని ప్రతిఒక్కరూ ఆశిస్తున్నారన్నారు. నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ నియామకాలపై స్పష్టమైనచర్చజరగకపోవడం బాధాకరం అన్నారు.తెలంగాణలో వేలాది మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. వారికి అవసరమైన ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని. యువతలో నిరాశను పెంచుతోందన్నారు.ఎంతో కష్టపడి చదువుకుంటూ ఉద్యోగం కోసం చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లు వెంటనే విడుదల చేయాలని దేవేందర్ డిమాండ్ చేశారు

## పాలంపేటలో నూతన తెలుగు పంచాంగ శ్రవణం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :::**

మండలంలోని పాలంపేట గ్రామంలో ఉగాది పర్వదినం నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు. వేద పండితులు డింగిరి పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ దేవాలయములో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు గావించి నూతన పంచాంగాన్ని ఆవిష్కరించి ఘనంగా ఉగాది వేడుకలను జరుపుకున్నారు. శ్రీ పరాభవ సంవత్సరంలో వివిధ జన్మ నామాలతో, నక్షత్రాలు, రాశులు, తిథులలో గలవారు ఆదాయ వ్యయాలతో పాటు రాజపూజ్యం, అవమానాలను గ్రామ ప్రజలు వేద పండితుల ద్వారా తెలుసుకొని ఆనందపడ్డారు. అనంతరం హనుమాన్ దేవాలయం పూజారి డింగిరి పురుషోత్తమాచార్యులను సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలంపేట సర్పంచ్ వల్లగొండ రాజు, ఉపసర్పంచ్ చింతం ప్రకాష్, గ్రామ పెద్దలు ఇమ్మడి రమణయ్య, పిల్లలమర్రి సమ్మయ్య, ఎలగొండ సమ్మయ్య, రాజయ్య, పిట్టల శేఖర్, అకినపల్లి ప్రభాకర్, పత్తి నాగేశ్వరరావు, మోత్కూరి శ్రీను, మార్క రాజు, రౌతు దేవేందర్, చిదం పోచమల్లు, బండి మురళి, ఏలూరి వెంకట్రాజం, హనుమయ్య, రాజు, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ఈ బడ్జెట్ లో నైనా హామీ నెరవేరుతుందా..!

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 20న ప్రవేశపెట్టే మూడవ పూర్తిస్థాయి బడ్జెట్ లోనైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో హామీఇచ్చిన మేరకు బలహీన వర్గాల సంక్షేమంకోసం 20వేల కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయిస్తారా ! లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. గత రెండు బడ్జెట్ లలో హామీ మేరకు బలహీన వర్గాల సంక్షేమంకోసం 40వేల కోట్ల రూపాయలు కేటాయించాలి కానీ 20వేల కోట్ల రూపాయలు అంటే 50శాతం మాత్రమే నిధులు కేటాయించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకి అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించడమే కాదు కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం లేదన్నారు. హామీ మేరకు ఈ బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించకపోతే బీసీ వర్గాల నుండి ప్రభుత్వం నిరసన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27నెలలు అవుతున్నప్పటికీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్కహామీని ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.

## భద్రాచలం కళ్యాణ మహోత్సవం వాల్ పోస్టర్లు ఆవిష్కరణ,

**చిట్యాల మార్చి 19 ప్రభాతవార్త:**



భద్రాచలం శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్ చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి , ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, నాలుగో వార్డ్ సభ్యులు తౌటం నవీన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరాములవారి ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామాల్లోని ప్రతి కుటుంబ సభ్యులకు ఉండాలని, రాములవారి జీవితం మానవాళికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర సదయ్య, ఖ్యాతం నరేష్ , కనుకుల రామ్ రెడ్డి ,నేపాలి వేణు సింగ్, శృంగారపు రంగాచారి, కేంసారపు ప్రభాకర్ చింతల రాజేందర్ ర్యాకం శ్రావన్, సాద సదానందం, రాయిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీలో నిర్లక్ష్యం

**వరంగల్ సిటీ మార్చి19 ప్రభాతవార్త**



రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు పంపిణీ చేయాల్సిన రంజాన్ తోఫాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదని 17వ డివిజన్ మైనార్టీ నాయకులు షైక్ మాషుక్ అన్నారు.గతంలో ప్రభుత్వ హయాంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పదేళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రంజాన్ తోఫాల పంపిణీ సమర్థవంతంగా జరిగిందని గుర్తుచేశారు. ఒక్క 17వ డివిజన్ లోనే దాదాపు 70కి పైగా కుటుంబాలకు పంపిణీ జరిగేదని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో రంజాన్ పండుగ సమీపిస్తున్న వేళ డివిజన్ లో తోఫాల పంపిణీ ఇంత వరకు జరుగలేదని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాలు సకాలంలో అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని మాషుక్ డిమాండ్ చేశారు.

# జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలు





**- ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి**

**జనగామ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గురువారం తెల్లవారుజాము నుంచే గ్రామాలు, పట్టణాలు పండుగ వాతావరణంలో కళకళలాడాయి. ఇళ్లముందు రంగవల్లులు, మామిడితోరణాలతో అలంకరణలు చేసి పచ్చదనంతో ఉగాదిని ఆహ్వానించారు. ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దేవుణ్ణి దర్శించుకున్నారు. పూజారులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక అర్చనలు నిర్వహించి కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు తెలియచేశారం. ఆలయప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి.

**- పంచాంగంలో ప్రధానంగా..:**

ఉగాది ప్రత్యేకతైన పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. పండితులు నూతన సంవత్సర ఫలితాలను వివరిస్తూ రాబోయే సంవత్సరంలో వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిణామాలపై విశ్లేషణ ఇచ్చారు. ప్రజలు ఆసక్తిగా పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు.

**- ఉగాదిపచ్చడి - జీవన తాత్పర్యం..:**

ప్రతి ఇంటా ఉగాది పచ్చడి ప్రత్యేకంగా తయారుచేసి కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ఈపచ్చడిలోని పదార్థాలు జీవితంలోని అనుభవాలను సూచిస్తాయి. వేపపూలు - చేదు(కష్టాలు), బెల్లం- తీపి(సంతోషం), చింతపండు-పులుపు(ఆశ్చర్యం), మిరప- కారం(ఆవేశం), ఉప్పు-రుచి(సంబంధాలు), మామిడి-కొత్తదనం(ఆశలు) ఇది జీవితంలో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తుందని పెద్దలు వివరించారు.

**- కుటుంబాల కలయిక- సామాజిక ఐక్యత..:**

ఉగాది సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను కలుసుకుని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామాల్లో పెద్దలు చిన్నవారికి ఆశీర్వాదాలు అందించగా యువత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**-ప్రభుత్వ - ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు..:**

జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియచేస్తూ కొత్త సంవత్సరం అందరికి సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధి తీసుకరావాలని ఆకాంక్షించారు. జనగామ జిల్లాలో ఉగాది పండుగ ఆధ్యాత్మికత, ఆనందం, సంప్రదాయాల సమ్మేళనంగా వైభవంగా కొనసాగింది.

## సంస్కృతి సాంప్రదాయాల సమ్మేళనంగా ఉగాది వేడుకలు



**బచ్చన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త :**

తెలుగువారి నూతన సంవత్సరాది, సంస్కృతి, సాంప్రదాయాల



సమ్మేళనం ఉగాది వేడుకలు బచ్చన్నపేట మండలంలోని 26గ్రామాలలో ప్రజలు చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వసంత రుతువు ప్రారంభంలో జరుపుకునే ఈ పండుగలో షడ్రుచుల ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను స్వీకరించాలని సూచిస్తుంది. ఆయా గ్రామపెద్దల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం, కొత్త బట్టలు, ఇళ్ళ అలంకరణతో కుటుంబ, బంధుత్వాల బంధాన్ని బలపరిచే గొప్పసాంస్కృతిక పర్వదినం. ఉగాదిని పురస్కరించుకుని పట్టణంలో తమ ఇష్ట దైవాలకు పచ్చడిని, భక్షాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని శివమారుతి గీతా అయ్యప్ప మందిరం, వేంకటేశ్వరస్వామి, సత్యనారాయణస్వామి, కన్యకాపరమేశ్వరి, చౌడమ్మగుట్ట వీరాంజనేయస్వామి, సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో ఎక్కడా చూసిన మామిడి తోరణాలతో పచ్చని పండుగ వాతావరణం నెలకొంది.

## ఘనంగా ఉగాది వేడుకలు

**తరిగొప్పుల, మార్చి 19 ప్రభాతవార్త :**



గురువారం ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా తీపి వంటలతోపాటు ఉగాది పచ్చడి తయారుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో సందడి నెలకొంది. పలువురు రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు. మామిడి తోరణాలతో ఇండ్లను అలంకరించారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని భక్తాంజనేయస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాల్లో అర్చకులు సతీష్‌శర్మ, పరమేశ్వరయ్య పంచాగ శ్రవణం నిర్వహించారు. మండలంలోని ప్రజలు పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

**నర్మెట, మార్చి 19 ప్రభాతవార్త :**



పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను నర్మెట మండలంలోని పలుగ్రామాలలో గురువారం ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువజామున లేసి స్నానాలు ఆచరించి గుమ్మాలకు మామిడి తోరణాలతో అలంకరించారు. షెడ్రుచులు అనగా తీపి, చేదు, వగరూ, పులుపు, కారం, ఉప్పు అన్నింటిని కొత్త కుండల్లో మిశ్రమం చేసి పచ్చడగా తయారు చేసి నైవేద్యం సమర్పించి స్వీకరించారు. అనంతరం పిల్లాపాపలు పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ భగవంతుని కోరుకున్నారు. కాగా, నర్మెట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, జోగిపర్తి ఉపేందర్, విద్యా సత్యనారాయణ, మహేశ్వరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణానికి నర్మెట గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలను పాటించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పాత సంవత్సరం చేదు తీపి జ్ఞాపకాలను నెమరుమేసుకుంటూ కొత్త సంవత్సరంలో అడుగు విడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలెపాక స్వామి, వార్డు సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొని పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు.

# జనగామ వార్త



## యువకుడి మృతిపై అనుమానం..!

**- వారం తరువాత మృతదేహానికి పోస్టుమార్టం..!!**

**బచ్చన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త :**





జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గంగాపూర్ గ్రామంలో యువకుడు మృతిచెందగా దహనసంస్కారాలు అయిన వారం రోజుల అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం చేశారు. హైదరాబాద్‌లో ఈనెల 12న మృతి చెందిన గంగాపూర్ గ్రామానికి చెందిన బందారం సురేశ్ (40) మరణంపై అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు జవహర్నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు గురువారం గంగాపూర్‌లో సురేశ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వేణుమాధవ్ తెలిపారు. ఈ ప్రక్రియలో డిప్యూటీ తహశీల్దార్ శంకర్, ఆర్.ఐ మున్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మృతుడికి భార్య బందారం కవిత, కూతురు బందారం రిషిత, కుమారుడు బందారం నిశాంత్ ఉన్నారు.

## కోడూరులో గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజల పరుగులు

**- ఆటోను చుట్టుముట్టిన గ్రామస్తులు**



**రఘునాథపల్లి, మార్చి 19 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామంలో గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు భారీగా ఎగబడిన ఘటన చోటుచేసుకుంది. ఇటీవల గ్యాస్‌కొరత ఉందన్న వార్తలతో గ్రామస్థులు ముందుగానే సిలిండర్లను బుక్ చేసుకోవడం ప్రారంభించారు. ఈక్రమంలో భరత్‌గ్యాస్ సరఫరా ఆటో గ్రామానికి చేరుకున్న వెంటనే పెద్దసంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకుని సిలిండర్ల కోసం పోటీ పడ్డారు. కొందరు ఉదయం నుంచే ఆటోకోసం ఎదురుచూస్తుండగా, సమాచారం అందుకున్న వెంటనే మరికొందరు అక్కడికి చేరడంతో కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. స్థానికుల ప్రకారం గతకొన్ని రోజులుగా గ్యాస్ సరఫరా అంతరాయం కలగడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని, అవసరానికి మించి బుకింగ్‌లు చేయడం కూడా కొరతకు కారణమని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. వినియోగదారులు కూడా ఆందోళన చెందకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే బుకింగ్‌లు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేకపూజలు

**బచ్చన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త :**



పరాభవ నామ తెలుగు సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని బచ్చన్నపేట మండలంవిఎస్ఆర్ నగర్ గ్రామం లోని హనుమాన్ దేవాలయంలో కట్కూర్ గ్రామ సర్పంచ్ బల్లా రవింధర్ నాథ్, విఎస్ఆర్ నగర్ గ్రామసర్పంచ్ గోడుగు రేణుకా కమలకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం నిర్వహించారు. మహా అన్నప్రసాద వితరణను ఆలేటి భాస్కర్ ఏర్పాటు చేయగా ఇద్దరు సర్పంచుల చేతుల మీదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో ఇఫ్తారు విందు



నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త

పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీషుమీడియం పాఠశాలలో ఇఫ్తారు విందు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రంజాన్ దీనినే రమదాన్ అని కూడా అంటారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన నెల ఇది దీనిని ఖురాన్ అవతరించిన నెలగా నెలరోజుల కఠోర ఉపవాస దీక్షలు (రోజా), ప్రత్యేక ప్రార్థనలు దానధర్మాలు (జకాత్) చేస్తారు. సోదర భావానికి ఈ పండుగను ప్రతీకగా జరుపుకుంటారు. అలాంటి రంజాన్ పండుగను పురస్కరించుకొని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ కలసి ముస్లిం అధ్యాపకులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల అధ్యాపక బృందాన్ని, ప్రిన్సిపాల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గీతాంజలి అనుబంధ విద్యాసంస్థల ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు నెలరోజుల ఉపవాసం చేయడం చాలా కష్టమైనదైనా ముస్లింలు దాన్ని వాళ్ళు ఎంతో నిష్టతో చేయడం వారి యొక్క తెగువకు నిదర్శనమని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ భారతీయ భావనలోని హిందూ ముస్లిం బాయి బాయి అన్న భావనను బలపరిచే కార్యక్రమమే ఈ ఇఫ్తార్ విందు అని మన మతాన్ని ఆచరించు పరమతాన్ని గౌరవించు అని మన పెద్దలు చెప్పిన మాటలను మనం పాటించినప్పుడు సమాజంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగవని తెలిపారు. ఈ విందులో పాల్గొన్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఒకరికొకరు అలాయ్ బలాయ్ చెప్పుకుంటూ ఇఫ్తార్ విందు సేవించి ఆద్యంతం ఆహ్లాదంగా ఆనందంగా గడిపారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాధి పర్వదిన వేడుకలు



నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మినీ స్టేడియం నర్సంపేటలో ఉగాది నూతన శ్రీ పరాభవ నామ సంవత్సర వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన పండుగ ఉగాది అని, ఇది కేవలం కొత్త సంవత్సర ప్రారంభం మాత్రమే కాదు కొత్త ఆశలు,కొత్త లక్ష్యాలకు శ్రీకారం చుట్టే రోజు అని, ఈ యొక్క నూతన ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సరంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 303, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ యొక్క నూతన శ్రీ పరాభవ నామ సంవత్సరం మీ యొక్క కుటుంబ సభ్యులకు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులకు సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను,ఆర్థిక అభివృద్ధిని ఇవ్వాలని నూతన సంవత్సర శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడేపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, సహాయ కార్యదర్శి గండు రవి గౌడ్, సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్,రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఉగాధి పర్వదిన వేడుకలు





నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త

డివిజన్‌లో ఉగాధి పర్వదిన వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గురువారం శ్రీపరభవనామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయా వేదపండుతులచే పంచంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు.

-వాసవి కళ్యాణమండపంలో....

శ్రీ పరభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని వాసవి కళ్యాణ మండపంలో మండల సంఘం ఆధ్వర్యంలో వేద పండితులు ఐయినవోలు కృష్ణమూర్తి, దోనాల నరసింహామూర్తి పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంను మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పబ్బా రమేష్ , తోట బాల భాస్కర్ గుప్తా వంగేటి గోవర్ధన్ బ్రాహ్మణపల్లి సుమన్ మదనపల్లి ఉపేందర్ పాత శ్యామ్ మల్యాల ప్రవీణ్ రాయపూడి హరికృష్ణమాదరపు చంద్రశేఖర్ శ్రీరామ్ ఈశ్వరయ్య ఇరుకుల వీరలింగం శింగిరికొండ రజిని, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్టణ కమిటీ, దేవాలయ కమిటీ, వాసవి యువజనసంఘం, వాసవి ఫ్రెండ్ సర్కిల్, వాసవి మహిళా విభాగ్ వారి సజనంతో నిర్వహించారు.

-శ్రీవెంకటేశ్వర ఆలయంలో....

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణ అధ్యాపకులు ముడుంబై వెంకటాచార్యులు, రామానుచార్యులు, ఆలయ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, దుబ్బ రమేష్, శింగిరి కొండ రవీందర్, వేంశెట్టి శ్రీనివాస్, రామగుడి సుధాకర్ గౌడ్, వడ్డేపల్లి చిరంజీవులు, మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానంద్, పిసిసి అధ్యక్షులు పెన్నం రామానంద్, పరివర బృందం, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

-అయ్యప్ప దేవాయలంలో....

శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు పంచాంగ శ్రవణ అధ్యాపకులు అయినవోలు కృష్ణమూర్తి, శింగిరికొండ మాధవ శంకర్, సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్, మాదారావు చంద్రశేఖరం, ఇరుకుల్ల వీరలింగం, వజినేపల్లి వెంకటేశ్వర్లు, దోమకుంట్ల సదనందం, దొడ్డ వేణు, మల్యాల రాజు, ప్రవీణ్, శింగిరికొండ వేణుగోపాల్, గిరగాని సాంబయ్య గౌడ్, దుర్గేష్ గౌడ్, ఆలయ మేనేజర్ దేశీరాము, తదితరులు పాల్గొన్నారు.




## కన్నులపండుగగా ఉగాధి పండుగ వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 19, ప్రభాతవార్త

తెలుగు నూతన సంవత్సరాది పర్వదిన వేడుకలు గురువారం మండలంలో ఘనంగా జరిగాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఈ పర్వదినాన్ని సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారు. ఉగాధి నుండే కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుందనే నమ్మికతో వారు నిత్యం ఉపయోగించే వ్యవసాయ పనిముట్లు పశువులను శుభ్రం చేశారు. అలాగే శ్రద్ధచులతో తయారు చేసిన ఉగాధి పచ్చడిని ఆరగించారు. కాగా స్థానిక సిద్దేశ్వరాలయంలో ఆలయ పూజారి శివశాస్త్రి ఆధ్వర్యంలో పంచంగ శ్రవణం నిర్వహించారు. ఇందులో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, గ్రామ పెద్దలు, వరంగంటి మల్లయ్య, ములు సాంబయ్య, ముత్యం సాంబయ్య, అడుప సత్తయ్య, మోహన్‌రెడ్డి, ఈగ సత్యనారాయణ, వరంగంటి కుమారస్వామి, ఈగ సాగర్, చెవ్వ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు నీటిలో ఆవు మృతి

చెన్నారావుపేట, మార్చి 19, ప్రభాతవార్త



నీటి కోసం చెరువు వద్దకు వెళ్లిన ఆవు అదే నీటిలో పడి మృతిచెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన బట్టమేకల రవి అనే రైతు ఉగాధి పర్వదినాన తన ఆవును ఖాదర్‌పేట సమీపంలోని చెరువు వద్దకు తీసుకెళ్లాడన్నారు. చెరువులో నీటి కోసం వెళ్లగా ప్రమాదవశాత్తు అదే చెరువులో పడి మృతిచెందిందన్నారు. వ్యవసాయ పనుల్లో ఎంతో తోడుగా ఉండే ఆవు ఇలా పండుగ పూట చనిపోవడంతో కుటుంబ సభ్యులు కంటతడి పెట్టారు. కాగా సుమారు దీని విలువ 60 వేలు ఉంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

తుర్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో గురువారం ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఉదయం నుండి అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి శ్రద్దలతో నూతన పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరానికి ప్రజలు వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి ఉగాది పచ్చడి తయారు చేసుకుని షడ్రుచుల పచ్చడి సేవించారు. ఇంటింటికి తోరణాలు కట్టుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# గని కార్మికులకు సింగరేణి హెల్త్ కార్డులను ఇవ్వాలి

భూపాలపల్లి, మార్చి19, ప్రభాతవార్త

సింగరేణి పరిశ్రమలో పనిచేసిన, పనిచేస్తున్న వారికి హెల్త్ కార్డులను ఎలాంటి డబ్బులను తీసుకోకుండా అందజేయాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడకు, యాజమాన్యం విధించే లక్ష్యాలను సాధించటంలో సింగరేణి కార్మికులు ఎల్లప్పుడు ముందంజలో ఉన్నారని, సంస్థను లాభాల బాటలో పయనించుటకు వారి రక్తంను సైతం నీరుగా మార్చి ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు. అటువంటి వారు కొంత మంది రిటైర్డ్ అయ్యాయని, ఇంకా కొంత మంది విధులు నిర్వహిస్తున్నారని, వారి నుండి హెల్త్ కార్డులకు 20, 40 వేల చొప్పున వసూలు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. డబ్బులు చెల్లిస్తే హెల్త్ కార్డులు ఇస్తామనటం సరికాదని, సంస్థలో పనిచేసినందున ఎటువంటి షరతులు లేకుండా కార్డులను ఉచితంగా అందజేసి అట్టి ఖర్చును యాజమాన్యం భరించాలన్నారు. 1996 నుండి రిటైర్డ్ అయిన కార్మికులకు, వివిధ కారణాలతో



డిస్మిస్ అయిన కార్మికులకు హెల్త్‌కార్డులను పంపిణీ చేయాలన్నారు. అదే విధంగా 1996 నుండి 2023 వరకు కేవలం 300 పెన్షన్ పొందుతున్న వారు జీవించటం కష్టంగా ఉందని, అట్టి పరిస్థితులలో డబ్బులను చెల్లించటం ఎలా సాధ్యపడుతుందని అన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అని ప్రకటనలు చేస్తున్న సింగరేణి సంస్థ అందరికి ఉచితంగా హెల్త్‌కార్డులను అందజేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

భూపాలపల్లి, మార్చి19, ప్రభాతవార్త



ఉగాది పర్వదినంను పురస్కరించుకొని పట్టణంలో పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు ఇండ్లల్లో మామిడి తోరణాలు పెట్టి, ఉగాది పచ్చడి, బచ్చాలు చేసి ఆరాద్యదైవంకు ఆరగించి వైభవంగా నిర్వహించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తమకు చెందిన పంట పోలాలలో ఉగాది పండుగను పురస్కరించుకొని కొత్త సాలు చేశారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చత్రురూప అయ్యప్పస్వామి ఆలయంలో కొదురుపాక క్రిష్ణమాచార్యులు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో డింగరి లక్ష్మి నర్సింహాచార్యులు, గొర్లవీడు శివాలయంలో దెబ్బట శ్రీనివాసాచార్యులు పంచాంగ శ్రవనం నిర్వహించగా వందలాది మంది భక్తులు హాజరయ్యారు. మంజూర్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వేడుకలలో భాగంగా జెన్‌కో డీఈ రామకృష్ణరెడ్డి, మనోజ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

భూపాలపల్లి, మార్చి19, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని చల్లూరిపల్లి గ్రామంలో చెలిమేటి లింగయ్య ఇల్లు బుధవారం రాత్రి దగ్ధం అయింది. ఈ సంఘటనలో ఇల్లు దగ్ధం కావటంతో పాటు నాలుగు గోమాతలకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఇల్లు కాలిపోవటంతో చెలిమేటి లింగయ్య కుటుంబం నిరాశ్రయులు కాగా రూ. 10 వేల నగదు మంటల్లో కాలిబూడిదగా మారాయి. ఏవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇల్లుకు నిప్పటించారని చెలిమేటి లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తసాలు చేస్తామని తన కొడుకుతో వెళ్లగా ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబం నిరాశ్రులుగా మిగలగా రెండు లక్షల నష్టం జరిగినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని 12వ వార్డు కౌన్సిలర్ బొంతల సతీష్‌కుమార్ పరామర్శించారు. ఎంఎల్ఎ, జిల్లా కలెక్టర్ స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## చెల్పూర్‌లో పంచాంగ శ్రవనం

గణపురం(భూపాలపల్లి), మార్చి19, ప్రభాతవార్త



గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శ్రీ మార్కండేయ పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో శ్రీపరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవనం వేద పండితుల ద్వారా నిర్వహించారు. సంఘం అద్యక్షులు దుంప నర్సయ్య, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి, సంఘ సభ్యులు చెలిమెల రాజేందర్, దుంప సారయ్య, దుంప రాములు, దుంప రమేష్, దుంప రాజమౌళి, సామల చంద్రయ్య, సామల సుధాకర్, ఆవంచ సదానందం, కూరపాటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో ఆర్థిక సహాయం

గణపురం (భూపాలపల్లి), మార్చి19, ప్రభాతవార్త



గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల ప్రమాదవశాత్తు గుర్రం రమాదేవి ఇల్లు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న చెల్పూర్ పట్టణంకు చెందిన శ్రీ మార్కండేయ పద్మశాలీ సేవా సంఘం అద్యక్షులు దుంప నర్సయ్య దుస్తులు, ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు సామల సుధాకర్, మోత్కూరు రవి, దుంప రాజు, కూరపాటి బిక్షపతి తదితరులు పాల్గోన్నారు.

## ఈనెల 21న ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం

భూపాలపల్లి, మార్చి19, ప్రభాతవార్త

సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో ఈనెల 21న ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించటం జరుగుతుందని భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి సల్ల శ్యాంసుందర్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్‌లో జరిగే శిభిరంలో డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచితంగా సేవలను అందించటం జరుగుతుందని, ఈ శిభిరంలో చర్మ, మోకాళ్ల నొప్పులు, గుండెదడ, బిపి, షుగర్, థైరాయిడ్, మలబద్దకం, అజీర్ణం, పక్షపాతం, అస్తమా, స్త్రీలకు సంబందించిన వ్యాదుల నివారణకు మందులు ఇవ్వటం జరుగుతుందన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలు ఈ శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిక

భూపాలపల్లి, మార్చి19, ప్రభాతవార్త

ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిక అని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉగాది పురస్కారాలు, సంజీవనము పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉగాది ఉత్సవ కమిటి, శ్రీ వివేకానంద సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కోంరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, నిర్వాహకులు హాజరయ్యారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఘనంగా ఉగాది వేడుకలు

మొగుళ్లపల్లి, మార్చి19, ప్రభాత వార్త:



మొగుళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాధి వేడులకులను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రజలు తలట్టు స్నానాలు ఆచరించి కొత్తబట్టలు దరించి ఇంటిని మామిడి తోరణాలతో అలకరిస్తారు. అనంతరం తీపి, వగరు, కారం, పులుపు, ఉప్పు,లేదు ఆరు రుచులతో పచ్చడిని తయారుచేస్తారు. గోదుమపిండి,శనగపప్పు కలిపి భక్షాలు చేస్తారు. ఆనంతరం ఆయా గ్రామాల్లోని దేవాలయాలయం ఆవరణల్లో అయ్యాగార్లు పంచాగాన్ని గ్రామస్థులకు వివరించారు. ఆయా గ్రామాల సర్పంచ్లు పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొండలమ్మ తల్లి సాక్షిగా ఒక్కటైన ప్రేమ జంట

గార్ల మార్చి19 ప్రభాతవార్త:



మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో కాకతీయుల కాలం లో నిర్మించిన శ్రీ కొండలమ్మ దేవాలయం చరిత్ర లో మొట్టమొదటిసారిగా ఆదర్శ విన్వాహ జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యం.సాయి, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయ పాలెం మండలానికి చెందిన బి.పావని అనే యువతి, యువకులు ఉగాది పండుగ రోజున దేవాలయంలో వందలాది మంది భక్తులు, దేవాలయం కమిటీ సమక్షంలో ప్రేమ వివాహం చేసుకొని వివాహ బంధంతో ఒకటయ్యారు.దేవాలయం నిర్మించిన నాటి నుండి ఇప్పటి వరకు ఇదే ప్రథమ వివాహం కావడంతో యువజంట కు పలువురు అభినందనలు తెలిపి ఆశీర్వద్నిచారు.

## యూరియా కలిపిన నీళ్లు తాగి రెండు పాడి గేదెలు మృతి

### మరో గేదే ప్రాణాపాయ స్థితిలో

బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 19.



మండల కేంద్రంలో గంగబజార్ వీధిలో యూరియా కలిపిన నీళ్ల తాగి ములుకూరు వెంకటరెడ్డి కి చెందిన రెండు పాడి గేదెలు గురువారం మృతిచెందాయి.వారు తెలిపిన వివరాల ప్రకారం మూడు పాడి పశువులకు రోజు మాదిరిగానే సగ్గుబియ్యంతో కలిపిన నీటిని అందించడం జరుగుతుందని, సగ్గుబియ్యానికి బదులు పొరపాటున ఇంట్లో ఉన్న యూరియాను నీటిలో నానబెట్టి మూడు పాడి గేదెలకు ఇవ్వడం వల్ల రెండు గేదెలు మృత్యువాత పడినట్లు వారు తెలిపారు.దీనితో వారికి సుమారుగా లక్ష అరవై వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.మరో గేదే చావు బతుకుల మధ్యలో కొట్టుమిట్టడుతున్నట్ల తెలిపారు.విషయం తెలిసి పశు వైద్య సిబ్బంది,గోపాల మిత్ర సిబ్బంది రెండు పశువులకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

# గాంధీ పార్కుకు విముక్తి కల్పించాలి

**హైకోర్టు ఆదేశాల మేరకు పచ్చని ఉద్యానవనంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి**

**కలెక్టర్ స్నేహ శబరీష్ కు నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ వినతిపత్రం**

మహబూబాబాద్ టౌన్, మార్చి 19:

మహబూబాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీ పార్కును అసలు లక్ష్యానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ కోరింది. సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గాంధీ పార్కు స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం గతంలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఆమె గుర్తుచేశారు. 2001, జనవరి 22వ తేదీన వెలువడిన తీర్పు ప్రకారం ఆ స్థలాన్ని చిన్నపిల్లలు ఆడుకునే పచ్చటి పార్కుగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నట్లు వివరించారు. అయితే ప్రస్తుతం ఆ స్థలం తన అసలు రూపాన్ని కోల్పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ స్థలంలో నూతన సమీకృత మార్కెట్ నిర్మాణం చేపట్టిన సమయంలో అప్పటి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వ్యాపారులను తాత్కాలికంగా గాంధీ పార్కు ఖాళీ స్థలానికి తరలించినట్లు తెలిపారు. ఆ చర్య తాత్కాలికమే అయినప్పటికీ ఇప్పటికీ వ్యాపారులు అక్కడే కొనసాగుతున్నారని పేర్కొన్నారు. అనంతరం నూతన సమీకృత కూరగాయల మార్కెట్ భవనం నిర్మాణం పూర్తై రెండు సార్లు అధికారికంగా ప్రారంభమైందని చెప్పారు. ప్రస్తుత ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ లక్కీ డ్రా విధానంలో వ్యాపారులకు దుకాణాల నెంబర్లను కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ వ్యాపారులు గాంధీ పార్కు ప్రాంతాన్ని ఖాళీ చేయడానికి ముందుకు రావడం లేదని వివరించారు. ఈ పరిస్థితి కొనసాగితే హైకోర్టు ఆదేశాల ఉద్దేశం విస్మరించబడినట్టవుతుందని సలీమ పేర్కొన్నారు. గాంధీ పార్కులో ఉన్న 4,250 చదరపు గజాల స్థలాన్ని వెంటనే ఖాళీ చేయించాలని కోరారు. ఆ స్థలాన్ని చిన్నపిల్లలు ఆడుకునే పచ్చటి ఉద్యానవనంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్కులో పచ్చదనం పెంచి ప్రజలకు విశ్రాంతి కలిగించే స్థలంగా తీర్చిదిద్దితే పట్టణానికి మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పిల్లలు, వృద్ధులు, కుటుంబాలు ప్రశాంతంగా గడపగల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు. సంబంధిత అధికారులను ఆదేశించి గాంధీ పార్కును తన అసలు స్వరూపంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పార్కు అభివృద్ధి చేపట్టాలని కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో సంస్థ ఉపాధ్యక్షుడు ఆరిపాక రాజేష్, సహాయ కార్యదర్శి ఆరిపాక విజయలక్ష్మి ౖ ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవ వైభవం

బయ్యారం, ప్రభాత వార్త, మార్చి 19.



బయ్యారం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఆరంభ వేడుకలు అపూర్వమైన వైభవంతో ప్రారంభమయ్యాయి. రామాలయ సన్నిధి ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతూ, భక్తి పరిమళాలతో నిండిన పవిత్ర క్షేత్రంగా రూపుదిద్దుకుంది. ఉగాది సంధ్యను ఆహ్వానిస్తూ ఆలయ ప్రాంగణమంతా మామిడి తోరణాలు శోభాయమానంగా అలంకరించబడింది. తెల్లవారుజామునే సుప్రభాత సేవతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు ప్రత్యేక అభిషేకం, ప్రభాత అర్చనలతో శాస్త్రోక్తంగా నిర్వహించబడుతూ భక్తుల్లో దైవానుభూతిని కలిగించాయి. ఈ వేడుకల్లో భాగంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు నూతన సంవత్సర ఫలితాలను వివరిస్తూ ధార్మిక సందేశాలను అందించారు. మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా నేడు లగ్నపత్రిక, కళ్యాణ ఘట్టంలో భాగంగా మహిళా భక్తులతో పసుపు కొట్టె కార్యక్రమంతో శ్రీ రామ నవమి వేడుకలు ప్రారంభం అవుతాయని కమిటీ వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ లో తరలిస్తున్న 70 క్వింటల్ల నల్లబెల్లం, 10 క్వింటాల్ పట్టిక స్వాధీనం

**ముగ్గురి అరెస్ట్, లారీ సీజ్**

మహబూబాబాద్ క్రైమ్, మార్చి 19, ప్రభాత వార్త :



మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్, కురవి పోలీస్ లు సంయుక్త ఆపరేషన్ లో అక్రమ సారాయి వ్యాపారం గురించి చిత్తూరు నుండి మహబూబాబాద్ కి నల్లబెల్లం తరలిస్తున్న లారీ నీ కురవి శివారు సోమ్లా తండా దగ్గర పట్టుకొని అందులో తరలిస్తున్న 70క్వింటాల్ నల్లబెల్లం, 10 క్వింటల్ పట్టిక స్వాధీనం చేసుకొని బాద్యులైన గుగులోత్ సుమన్ మహబూబాబాద్, ఆరెపల్లి మధు, బొల్లా విజయ్ కుమార్ లను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో టాస్కోర్స్ సీఐ హతీరామ్, ఎస్ ఐ తాహేర్ బాబా, కురవి ఎస్సై గంద్రాతి సతీష్, ఎ సై జయకుమార్, సిబంది సమ్మయ్య, హరిబాబు, నరేష్, బద్రు, బాబు పాల్గొన్నారు.

## కొండలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల మార్చి19 ప్రభాతవార్త:

గార్ల మండల పరిధి పినిరెడ్డి గూడెం గ్రామ సమీపంలో కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలసిన శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారిని గురువారం ఉగాది పర్వదినాన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య దర్శించుకున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కేలోత్ వీరన్న, ఉపసర్పంచ్ బూర్ల కొండలరావు, పాలకమండలి సభ్యులు, ఆలయకమిటీ ఛైర్మన్ బూర్ల మల్లేషం గౌడ్, కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు సన్నాయి మేళతాలాల నడుమ పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే కోరం కనకయ్యను సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన చల్లని తల్లి కి ప్రత్యేక జాతర నిర్వహించడం ఆనవాయితీ వస్తున్నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ బూర్ల మల్లేష్ గౌడ్ కమిటీ సభ్యులతో కలిసి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో పోటెత్తిన కొండలమ్మ తల్లి జాతర

గార్ల మార్చి 19 ప్రభాతవార్త:

కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా కోటి వరాలిస్తు కంటికి రెప్పలా కాపాడుకుంటూ చుట్టూ పరిసరాల ప్రాంతాల ఇంటిలిపాదికి ఆరాధ్య దైవంగా పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో వెలసిన కొండలమ్మ తల్లి జాతర గురువారం భక్తులతో ఆలయం పోటెత్తింది. మండలానికి మూడు కిలోమీటర్ల దూరంలో పిని రెడ్డిగూడెం గ్రామ సమీపంలో వెలసిన కొండలమ్మ తల్లికి ప్రతి ఏటా ఉగాది పర్వదినాన జరిగే జాతరలో గార్ల, బయ్యారం, కారెపల్లి, డోర్నకల్, మండలాల నుండియే కాక వివిధ మండలాలు, పట్టణాలు నుండి భక్తులు తెల్లవారు జామునుండేయే దర్శనానికి భక్తులు బారులు తీరడంతో ఆలయ ప్రాంగణం కిటికీలాడింది. ఆలయ పరిసర ప్రాంతాలలో వివిధ తినుబండారాలు, వివిధ రకాలైన షాపులు వెలిసాయి. ప్రతి ఏటలాగే ఈ ఏడాది పరాభవ నామ సంవత్సర తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన ఆలయ కమిటీ భక్తులతో కలిసి అమ్మవారికి చీరే, సారా, పసుపు కుంకుమలు, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కష్టాలు కడ తీర్చి మొక్కిన కోరికలను తీర్చిన అమ్మవారికి భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి పాయసన్నం, చీరేసారా పసుపు, కుంకుమ, పూలు, సమర్పించడమే కాకుండా కోళ్లు, మేకలను బలిచ్చి ఇష్ట పూర్తిగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మండల పరిధిలో పుట్టిపెరిగి వివిధ పట్టణాలలో, ఇతర దేశాల్లో స్థిరపడ్డ వారు సైతం గ్రామానికి చేసుకొని ఉగాదినాడు అమ్మవారిని దర్శించుకుని ఇష్ట పంక్తిగా భోజనం చేసి అందచేస్తారు కొండలమ్మ తల్లిని ఇష్టంగా భక్తిగా మొక్కుకుంటే సంతానం లేని వారికి సంతానం కష్టాలతో బాధపడుతున్న వారికి బాధలు పోగొట్టి కుంగుబంగారం అమ్మవారిని భక్తుల ప్రగాఢ విశ్వాసం గత 50 సంవత్సరాలు పైబడి ఏనాడు మండల ప్రజలు కరువు కాటకాలతో బాధపడకుండా పాడిపంటలతో సుఖంగా ఉండేటట్లు అమ్మవారు ఎల్లవేళలా కాపాడుతుందని ఇక్కడి ప్రజల నమ్మకం. భక్తులతో పోటెత్తిన రద్దీకి తగ్గట్టుగా ఎస్సై బి సాయికుమార్ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షి ంచారు. ఈజాతర కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బూర్ల మల్లేష్ గౌడ్, కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అంగరంగా వైభవంగా ఉగాది సంబురాలు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాత వార్త:



ఉగాది పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహబూ బాబాద్ పట్టణ కేంద్రంలోని 68వ శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రి మహోత్సవా ల్లో బ ా ా ం ా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా దంపతులు స్వామి వారి రథం ను లాగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, ఆలయ అర్చకులకు అదే విధంగా పట్టణ ప్రజలకు ముందుగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. మన సంస్కృతి సంప్రదాయలను గుర్తు చేస్తూ వచ్చిన ఈ ఉగాది పండుగ మన అందరి జీవితల్లో ఎనలేని ఆనందం ఐశ్వర్యం తీసుకురావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. కాలం మారినా మన బంధాలు మారవు. ఈ ఉగాది పండుగ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఉదయం ఆనందాన్ని, ప్రతి రోజు విజయాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు. మీ అడుగులు విజయాల వైపు నడవాలని ఈ కొత్త సంవత్సరంలో మీ ప్రతి కోరిక నెరవేరాలని దేవుని ఆశీస్సులతో మీరు మీ కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గుగులోతి జ్యోతి రమేష్, ఏఎంసి మార్కెట్ వైస్ ఛైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం

## కారేపల్లి లో మల్లు స్వరాజ్యం వర్ధంతి

కారేపల్లి మార్చి 19 ప్రభాత వార్త :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, ఐద్వా వ్యవస్థాపకుల్లో ఒకరైన మల్లు స్వరాజ్యం జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. స్వరాజ్యం 4వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం



కారేపల్లి లో ఆమె చిత్రపటాల వద్ద ఐద్వా నాయకురాళ్లు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తిని కొనియాడారు. 12 ఏళ్ల వయస్సులోనే వెట్టి చాకిరీ, బానిసత్వానికి వ్యతిరేకంగా నాటి దొరలు, జాగీరుదారులపై పోరాటం చేసిన గొప్ప నాయకురాలన్నారు. తుది శ్వాస విడిచే వరకు ఎర్ర జెండా నీడలో, పేదల పక్షాన నిలిచారన్నారు. ఆమె చూపిన పోరాట స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం పోరాడుదాం అన్నారు . ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాలు చిత్తారు రమాదేవి, ఇదిగాని అనిత, ఏనుగుల పద్మ, కొండబోయిన రమ్య, ఇదిగాని లింగమ్మ, శ్రావ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీలో ఐదుగురు కాంగ్రెస్ నేతలకు చోటు

కారేపల్లి మార్చి 19 ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ కమిటీ నందు సింగరేణి మండలానికి చెందిన ఐదుగురు నేతలకు ప్రాతినిధ్యం లభించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మండల కోఆర్డినేటర్ గాంధీ తెలిపారు. కారేపల్లి లో గురువారం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పనిచేస్తున్న నేతలకు సముచిత స్థానం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా పగడాల మంజుల జిల్లా ఉపాధ్యక్షులుగా కాప సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోతు రామ్మూర్తి జిల్లా కార్యదర్శిగా సట్టు వీరభద్రం ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పాటి





నర్సయ్యలకు స్థానం లభించింది అన్నారు. సింగరేణి మండలం లో పార్టీ ఉన్నతికి నాయకులు పాటుపడాలని సూచించారు.

# నేడు పండితాపురం పశువుల సంత వేలం

**సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జున్, కార్యదర్శి శంకర్**

కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం ను శుక్రవారం ఉదయం 10 గంటలకు సంత ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ గురువారం తెలిపారు.ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు సంత నిర్వహణకు గాను వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పిసా చట్టం ప్రకారం పంచాయతీ పరిధిలోని గిరిజనులు మాత్రమే వేలంలో పాల్గొనేందుకు అర్హులన్నారు.వేలంలో పాల్గొనేవారు ధరావత్ సొమ్ము, రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.30,00,000 తో పాటు సాల్వెన్సీ కింద రూ.5,00,000 డిడి లేదా నగదు రూపంలో పంచాయతీ కార్యదర్శి కొమ్మినేపల్లి పేరుతో డిపాజిట్ గా చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.పాట పాడేవారు కనిష్టంగా రూ.10, గరిష్టంగా రూ.50 వరకు పాడాలని కోరారు.హెచ్చు పాటదారుడు పాడిన వెంటనే మొత్తం1/3 వంతు పైకంను సాయంత్రం 4 గంటల లోపు చెల్లించాలని కోరారు.మిగిలిన మొత్తం పైకం 9 సమాన వాయిదాలలో 31 డిసెంబర్ 2026 వరకు చెల్లించాలని కోరారు.లేని యెడల హక్కులు రద్దుపరిచి చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# ఉగాది పర్వదినం సందర్భంగా ప్రముఖ ఆలయాల్లో ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు

మార్చి 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని





రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. పూజల అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలుగు సంవత్సర ఉగాది సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయం నూతన పున:నిర్మాణానికి రూ.1లక్షలు23వేలు విరాళం.

ఏన్కూరు,మార్చి19, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏన్కూరులోని శ్రీ కోదండ రామాలయం నూతన పునఃనిర్మాణం కోసం..దాత ఏన్కూరు గ్రామానికి గోపిక స్టైయాస్ (ట్రిక్స్ కంపెనీ ప్రొప్రైటర్ పొన్నం హరికృష్ణ కుటుంబ సభ్యులు కలిసి 1లక్ష..23 వేల..456 రూపాయలు శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులకు కొత్త సంవత్సర ఉగాది పండుగ రోజున అందజేశారు.శ్రీ కోదండ రామాలయం నూతన పున : నిర్మాణం జరగడంతో శ్రీ సీతా రామచంద్రస్వామి దేవుడి మీద ఉన్న భక్తి..ప్రేమతో తమకు తోచిన విధంగా విరాళం అందజేయడం జరిగిందని పొన్నం హరికృష్ణ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ముందుగా శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చకులు మేడూరి రంగాచార్యులు కొత్త సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా పొన్నం హరికృష్ణ కుటుంబ సభ్యులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

# నేడు వైరాలో ధాను నాయక్ వర్ధంతి సభ

వైరా టౌన్ మార్చి 19 (ప్రభాతవార్త)

వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా పోరాడి అమరవీరుడు జాటోత్ ధాను నాయక్ 77వ వర్ధంతి సభ మార్చి 20న తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైరా పట్టణం బోడేపూడి భవన్ లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం చరిత్ర గిరిజనులు భూ సమస్య అంశంపై తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, బండి రమేష్ లు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. సభకు గిరిజనులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉద్యోగస్తులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# తల్లాడలో ఇఫ్తార్ విందు

తల్లాడ, మార్చి 19, ప్రభాతవార్త

తల్లాడ మసీదులో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కాపా సుధాకర్, మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ ప్రారంభించారు.

# తొర్రూరు వార్త

# ఆలయాల్లో పంచాంగ శ్రవణం

నర్సింహులపేట,మార్చి19 ప్రభాతవార్త

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం,శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పంచాంగ శ్రవణం కంటే ముందు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పంలో దేశంలో శాంతి సౌభాగ్యాలతో వెలసిల్లాలని,ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు, అగ్ని ప్రమాదాలు,వాహన ప్రమాదాలు జరగకుండా,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయ అర్చకులు సంకల్ప పఠనం చేశారు.పంచాంగ శ్రవణం అనంతరం పరాభవనామ సంవత్సర విశేషాలను వివరించారు.పంటల ఎగుమతులకు రేటు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ఉరుములతో కూడిన వర్షాలు సంభవిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ దేవేంద్ర శర్మ,నారాయణ కుమారాచార్యులు, నందనా చార్యులు,రాంబాబు ఆచార్యులు,భక్తులు తదితరులు ఉన్నారు.

# ఉగాది అందరి జీవితాల్లో ఆనందాలను నింపాలి

## కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి

మార్చ్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

గురువారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పంచాంగ శ్రవణం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం



పండితులు శ్రీ ఐనవోలు సాయి కృష్ణ శర్మ అయ్యగారు రాశి ఫలాలను తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రాశుల వారి రాశి ఫలాలను తెలిపారు ఆదాయ, వ్యయాలు, రాజ్య పూజ్యం, అవమానాలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, కుసుమ లక్ష్మీ నారాయణ, తండమళ్ల వేణు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, మిట్టపల్లి రమేష్, కమురున్నిసా, నాయకులు చందర్, రవి యాదవ్, శ్రీనివాస్, అనిల్ కుమార్, జానకి రాములు, రఘు, సరస్వతి, రజిత, విజయ్, సదానంత్, ఆర్ కే నరేంద్ర, తక్కళ్లపల్లి వినీల్ రావు, గుడికందుల వినోద్ కుమార్, సందీప్ యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పరాభవ ఉగాది

*గూడూరు మార్చి 19 ప్రభాతవార్త*

పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గూడూరు మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి తెలుగింటి గడపలో ఈ వేడుకల సంబరాలు కనిపించాయి. వేకువజాము నుండే తమ లోగిళ్ళ ముందు



మామిడి తోరణాలు కట్టి, వేప పువ్వు, మామిడికాయలు సేకరించి ఉగాది పచ్చడి తయారు చేసుకొని ఇష్ట దేవతా పూజల అనంతరం కుటుంబ సమేతంగా ఉగాది పచ్చడి సేవించారు. పరస్పరం ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇదిలా ఉండగా గూడూరులోని శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో పరాభవ నామ నూతన సంవత్సర పంచాంగ విశేషాలను, ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విశ్రాంత ఉద్యోగులు, యువకులు పాల్గొనగా లక్ష్మీ ృనారాయణ స్వామి సేవా సమితి ప్రతినిధుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లను చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న యువనేత కుంజ సూర్యరామన్న

*కొత్తగూడ మార్చి19 ప్రభాతవార్త :*

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండల కేంద్రం లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుంజా సూర్యరామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, వారికి రంజాన్ శుభాకాంక్షలు




తెలియజేశారు. ఈ సందర్భంగా కుంజా సూర్య రామన్న మాట్లాడుతూభారతదేశం విభిన్న సంస్కృతులకు, మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి మార్గదర్శి ముస్లిం సోదరులందరికీ అల్లాహ్ దీవెనలు ఉండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గంగాజమున తహజీబ్ సంస్కృతిని కాపాడుకుంటూ, అందరూ కలిసిమెలిసి ఉండటమే మన బలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రాష్ట్ర రూరల్ డెవ లప్ మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, జేఎల్ఎన్వైసీ యూత్ అధ్యక్షులు మల్లెల రణధీర్, సర్పంచ్ లు తోలేం అనంతరావు, మల్లెల సందీప్, గొంది సోని రాజు, ముస్లిం మత పెద్దలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అక్రమంగా భూముల పైకి వెళితే కేసులు తప్పవు .సీఐ చేరాలు.

*హసన్ పర్తి, మార్చి 19, ప్రభాతవార్త.*

అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమంగా భూములను ఆక్రమించుకోవాల నే ఆలోచనతో ఎవరైనా భూమి పైకి వెళితే చట్టపరమైన కేసులు తప్పవని హసన్ పర్తి సిఐ చేరాలు తెలిపాడు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 190 / బి లో అన్ని అనుమతులతో రూము నిర్మించుకుంటున్న పోతుగంటి మల్లయ్య అనే హెడ్ హెడ్ కానిస్టేబుల్ ను భయభ్రాంతులకు గురి చేస్తూ కొంతమంది వ్యక్తులు గురువారం పైకి వెళ్లి దౌర్జన్యం చేసిన సంఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపాడు. మల్లయ్య ఫిర్యాదు మేరకు హసన్ పర్తి కి చెందిన శీలం నరేంద్ర దేవ్, శీలం కన్నయ్య అలియాస్ శ్రీనివాస్, శీలం పృథ్వీరాజ్, శీలం బాలకిషన్ లు కొమిటిపల్లికి చెందిన సందెల రజనీకర్, సందెల సామ్సన్, కడారి మాస్, బోయిని శశికాంత్ లతో కలిసి మల్లయ్య పనిచేస్తున్న కార్మికులను నా నా బూతులు తిడుతూ, చంపుతామని భయభ్రాంతులకు గురి చేసి పని జరగకుండా అడ్డుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్న వలన పలువురి పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపాడు. బుధవారం పై వ్యక్తులకు కౌన్సి లింగ్ ఇచ్చి అక్రమంగా భూముల పైకి వెళ్లకూడదని హెచ్చరించినప్పటికీ సిఐ మాట లెక్క చేయకుండా గురువారం అక్రమంగా భూముల పైకి వెళ్లడంతో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. భూమి పత్రాలు సరిగా ఉన్న ఏ వ్యక్తులైన ధైర్యంగా, స్వేచ్ఛగా తమ పనులు చేసుకోవచ్చని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని సీఐ బాధితులకు తెలిపాడు.

## భద్రకాళి దేవాలయంలో ప్రారంభమైన వసంత నవరాత్రులు

**జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**

*మార్చి 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని వసంత నవరాత్రులు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం నాలుగు గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించి అత్యంత సుందరంగా అలంకరణ జరిపారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు చైర్మన్ మరియు ధర్మకర్తలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పసుపు రంగు చామంతికా పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం ధర్మకర్తలు ఒరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరి రామేశ్వరరావు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం ఏడు గంటలకు దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి అయినవోలు రాధాకృష్ణ శర్మ గారిచే పంచాంగ శ్రవణం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.



## గబ్బిలం వాలడంతో తెగిపడిన విద్యుత్ వైర్

**అంధకారంలో గోపాలపురం తప్పిన పెను ప్రమాదం**

*కొత్తగూడ మార్చి 19 ప్రభాత వార్త :*

మండలం గోపాలపురం గ్రామంలో బుధవారం రాత్రి గబ్బిలం కారణంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ లైన్పై గబ్బిలం శ్రీదేవి కుంట గొర్రె సమీపంలో వాలడంతో షార్ట్ సర్క్యూట్ అయి వైర్లు తెగిపడ్డాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా గ్రామం అంధకారంలో మునిగిపోయింది. అడవి ప్రాంతం గుండా వెళ్లే ఈ విద్యుత్ లైన్ మూడు చోట్ల తెగిపడటంతో ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి వేళ కావడంతో ఏం జరిగిందో తెలియక ప్రజలు కాసేపు ఆందోళనకు గురయ్యారు. తెల్లవారుజామున ఉప సర్పంచ్ అశోక్ గోపాలపురం గ్రామానికి చెందిన యువకులు తుర్స సునీల్, ఈసం సుదర్శన్, బానోతు నరేష్, తుర్స ప్రవీణ్, దారం ప్రవీణ్ గ్రామస్తులతో కలిసి అడవి ప్రాంతానికి వెళ్లి తెగిపడిన విద్యుత్ లైన్ను గుర్తించారు. విద్యుత్ హెల్పర్ ఈక వెంకటేష్ ను పిలిపించి, విద్యుత్ అధికారుల సమన్వయంతో అశోక్ పర్యవేక్షణలో గ్రామస్తులు స్వయంగా రిపేర్ పనులు చేపట్టారు. అడవిలో శ్రమించి విద్యుత్ లైన్ను పునరుద్ధరించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

ఈనెల 27న శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలకు భక్తులు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ మేరకు స్థానిక శ్రీ



లక్ష్మీ ృ నారాయణ స్వామి ఆలయంలో ఉన్న శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామిల ఉత్సవ విగ్రహాలను తిరుమంజనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల ప్రారంభ పూజాధికాలను నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. తొమ్మిది రోజులపాటు ఈ ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించి ఈనెల 27న శ్రీరామనవమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించనున్నారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, సేవా సమితి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ కంగనా రౌతన్ ఖండించిన ఎర్రబెల్లి స్వర్ణ

*మార్చి 19, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ ఎంపీగా ఉండి ప్రతిపక్ష నాయకుడిపై అవమానకరమైన రీతిలో అనుచితమైన భాషను ఉపయోగించడాన్ని వారి



పార్టీ బీజేపీ సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. కంగనా తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకుని రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి కానీ నోరుపారేసుకుని సమాజంలో అప్రతిష్ట మూటకట్టుకోవటం సరికాదని హెచ్చరించారు. కంగనా రనౌత్‌కు వివాదాలు కొత్తకాదని ... ఎంపీ అయ్యాక కూడా తన ప్రవర్తన మార్చుకోకపోవటం దురదృష్టకరం అన్నారు. జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా గారి వ్యాఖ్యలకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆమె అభిప్రాయాలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. దేశ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ పై వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్య విలువలకు హానికరమని చెప్పారు . ఒక మహిళగా, ప్రజాప్రతినిధిగా కంగనా రనౌత్ బాధ్యతగా మాట్లాడాలని, నియంత్రణ పాటించాలని కోరారు. కంగనా తన పద్ధతి మార్చుకోకుంటే మహిళా కాంగ్రెస్ ఆమెకు తగిన బుద్ధిచెబుతుందని హెచ్చరించారు. శ్రీమతి సోనియాగాంధీ, శ్రీమతి ప్రియాంకగాంధీ, మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు అల్కాలాంబా గారల మార్గనిర్దేశనంలో మహిళా కాంగ్రెస్ గౌరవప్రదమైన రాజకీయాలు చేస్తుందని ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. మా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు చేసినవారికి తగిన సమాధానం చెప్పేందుకు వెనకాడమని అన్నారు.

# రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ముస్లిం సోదరులకు మరియు పోలీస్ సిబ్బందికి ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు, మున్సిపాలిటీ చైర్పర్సన్ బుర్ర కొమురయ్య గారు, వైస్ చైర్పర్సన్ అంబాల శ్రీనివాస్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ..రంజాన్ మాసం క్రమశిక్షణ, త్యాగం, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో ఐక్యమత్యంగా ఉండాలని, శాంతి-సామరస్యాలతో సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థలో మతసామరస్యాన్ని పెంపొందించే లక్ష్యంతో పండుగలను సమిష్టిగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలను విరమించి, పోలీస్ సిబ్బందితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అలాగే ప్రజల సేవలో పోలీసులు కలిసికట్టుగా పనిచేస్తూ శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో ఐక్యతను మరింత బలపరచే పండుగగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యావేత్త జనగామ కరుణాకర్ రావుకు రాష్ట్ర స్థాయి 'సేవారత్న' పురస్కారం

### -40 ఏళ్ల విశిష్ట సేవలకు దక్కిన అరుదైన గౌరవం

కాటారం, మార్చి 19, ప్రభాతవార్త



విద్యారంగం, సామాజిక సేవలో నాలుగు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న మండలకేంద్రానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కరుణాకర్ రావుకు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవారత్న పురస్కారం లభించింది. జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రముఖులు కరుణాకర్ రావును అభినందించి సత్కరించి అవార్డును అందజేశారు. కరుణాకర్ రావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, ఆదర్శ విద్యా సంస్థల ద్వారా గత 40 సంవత్సరాలుగా విద్యారంగంలో అంకితభావంతో సేవలందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. విద్యతో పాటు సమాజ సేవలోనూ ముందుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ చురుకైన పాత్ర పోషించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కరుణాకర్ రావు, తన సేవా భావం, పట్టుదలతో సమాజంలో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఈ పురస్కారం ఆయన నిరంతర సేవలకు ప్రతిఫలంగా లభించిన గౌరవంగా భావిస్తున్నారు. కరుణాకర్ రావుకు ప్రజలు, విద్యావేత్తలు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, శ్రీ వివేకానంద సేవ సమితి అధ్యక్షుడు సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

### -కన్నీరుమున్నీరవుతున్న రైతు కుటుంబం

మహదేవపూర్, మార్చి 19, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన రైతు చకినారపు రమేష్ తన పొలంలో పండించిన పత్తిని విక్రయించేందుకు సిద్ధం చేసి, తన ఇంట్లోనే నిల్వ ఉంచారు. అయితే ఊహించని విధంగా జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి, నిమిషాల వ్యవధిలోనే నిల్వ ఉన్న పత్తి అంతా బూడిదైపోయింది. తన కళ్లముందే ఏడాదంతా పడ్డ కష్టం కాలిపోతుంటే రైతు రమేష్ మరియు ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రమాద విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సరిత వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి రైతును పరామర్శించారు. జరిగిన నష్టాన్ని పరిశీలించిన ఆమె, వెంటనే రెవెన్యూ మరియు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అప్పుల బాధలో ఉండి, ముగ్గురు ఆడపిల్లలను సాదుకుంటున్న రమేష్ పరిస్థితిని వివరించి, ప్రభుత్వం తక్షణమే స్పందించి గరిష్ట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆమె కోరారు. రమేష్ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదని, ఈ పత్తి అమ్మకం ద్వారా వచ్చే డబ్బుతోనే తన కుటుంబ అవసరాలు తీర్చుకోవాలని భావించాడని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ పేద రైతుకు ఆర్థిక సాయం అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## తయ్యబా మసీద్ లో ఇఫ్తార్ విందు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలం లోని పాలంపేట గ్రామం లో గల మసీద్ తయ్యబా మసీదు నందు మతసామరస్యానికి ప్రతీకగా ఈద్ ముబారక్ రంజాన్ తోఫా లను పాలంపేట గ్రామ ప్రజలు మరియు ముస్లిం సోదరులు కలిసి ఇఫ్తార్ విందును నిర్వహించారు. అందరూ కలిసి అలాయి బలాయి తీసుకొని ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాలంపేట గ్రామ సర్పంచ్ చల్లగుండ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వకులాభరణం శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు, రామప్ప దేవాలయం డైరెక్టర్ వడ్డేపల్లి శంకర్, ముస్లిం సోదరులు ఎండి అన్వర్ పాషా, సయ్యద్ నిజాముద్దీన్, సాదిక్ పాషా, రఫీ, సరఫరాజ్, ఆలం ఇమ్రాన్, మున్వర్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో ఘనంగా పంచాంగ పఠనం

మహాదేవపూర్, మార్చి 19, ప్రభాతవార్త



శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది పంచాంగ శ్రవణం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో నూతన సంవత్సర ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులలో ఆనందాన్ని రేకెత్తించింది. ఆలయ వేద పండితులు, అర్చక స్వాములు పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర పంచాంగ వివరాలను వివరించి, భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఆలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, గ్రామస్తులు, భక్తులు భక్తులు పాల్గొని ఆనందించారు.

## పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

మహదేవపూర్, మార్చి 19, ప్రభాతవార్త



మహదేవ్‌పూర్ మండలం పల్గుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు జిల్లాల సంతోష్‌తో పాటు సీనియర్ నాయకులు కోడిపే బుచ్చయ్య గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వార్డు సభ్యులు నిట్టూరి రమాదేవి రమేష్, నిట్టూరి రమేష్, కొట్టే రాజయ్య, రాగం వెంకటమ్మ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగం రాజేందర్, మచ్చ రాజేష్, పూతల రాజేష్, యూత్ నాయకులు కొట్టే సంపత్, పసుల రమేష్, రాగం రజనీకాంత్, కొట్టే మధు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పాణిగ్రహణ సుముహూర్త పత్రిక కార్యక్రమం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 19:

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ పాణిగ్రహణ సుముహూర్త పత్రిక కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవ సుముహూర్తం పత్రికను భక్తజన సమూహం నడుమ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 27వ తారీకు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నమందు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మన రామాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడునని భక్తుల కరతాల ధ్వనుల మధ్య వివరించారు. ఈ కళ్యాణ మహోత్సవమునకు గ్రామంలోని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు పొందగలరని ఆకాంక్షించారు . స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ ,మోడం రమేష్ గౌడ్, దీనబాందవ స్వామి, కాకులమర్రి భాస్కరరావు ఆలయ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

